




# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక | PEN POWER TELUGU DAILY | ప్రశ్నించడం మన హక్కు








సంపుటి : 11 | సంచిక : 301 | పేజీలు : 8+8 | ఎగ్జిక్యూటివ్ ఎడిటర్ : పి. గౌతమి | ఆదివారం 6 జూలై 2025

Published form Medchal Malkajgiri, Circulated by Hyderabad, Rangareddy, Medak, Sangareddy, Siddipet, Nalgonda


# రాష్ట్ర వ్యాప్తంగా బాలికా సంరక్షణకై భరోసా కేంద్రాలు..

## పిల్లల రక్షణకే తెలంగాణ ప్రభుత్వం ప్రాధాన్యత..

- కోర్టుల్లోనే కాదు ప్రతి దశలోనూ న్యాయం ఉండాలె
- పిల్లలు, మహిళల రక్షణకు ప్రభుత్వం ప్రాధాన్యం
- బాలికా సంరక్షణ కోసమే 'భరోసా'
- రాష్ట్ర వ్యాప్తంగా 29 భరోసా కేంద్రాలు
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



**హైదరాబాద్ పెన్ పవర్:** మహిళలు, పిల్లల రక్షణకు తమ ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తుందని సీఎం రేవంత్ రెడ్డి చెప్పారు. లైంగిక వేధింపుల నుంచి అన్ని రకాల రక్షణ కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. న్యాయం జరగడం అంటే నేరం చేసిన వారికి శిక్షపడటమే కాదని, బాధితులకు భరోసా కల్పించేలా ఉండాలని అభిప్రాయపడ్డారు. బాలికా సంరక్షణ కోసం తెలంగాణ "భరోసా" ప్రాజెక్టును తీసుకొచ్చింది. అనుసంధానంగా 29 కేంద్రాలు పనిచేస్తున్నాయని చెప్పారు. ఎంసీహెచ్ ఆర్డీలో చిన్నారులపై లైంగిక వేధింపుల నిర్వహించిన సదస్సులో సీఎం మాట్లాడారు. వాయిస్ ఫర్ ది వాయిస్ లెస్ అనే థీమ్ తో ఈ సదస్సును ఏర్పాటు చేయడం చాలా అవసరమని తాను భావిస్తున్నట్టు చెప్పారు. తమ బాధను చెప్పుకోలేని వారికి రక్షణ కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. ఎంతో కీలకమైన ఈ సదస్సు నిర్వహిస్తున్న రాష్ట్ర పోలీసుశాఖను, నిర్వాహకులను సీఎం అభినందించారు. మహిళలు, బాలికలపై నేరాలను నియంత్రించడమే కాకుండా చట్టపరమైన అన్ని రక్షణలను కల్పించాలని అన్నారు. రాష్ట్రంలోని భరోసా కేంద్రాల ద్వారా బాధిత మహిళలు, బాలలకు పోలీసు సహాయమే కాకుండా న్యాయ పరమైన సహాయం, వైద్య సహాయం, కౌన్సెలింగ్ వంటి సేవలను అందిస్తున్నాయని సీఎం వివరించారు. భరోసా కేంద్రం ద్వారా చైల్డ్ ఫ్రెండ్లీ కోర్టులను ప్రారంభించిన మొదటి రాష్ట్రంగా తెలంగాణ నిలిచిందని సీఎం చెప్పారు. కేసులను వేగవంతంగా పరిష్కరించడమే కాకుండా పిల్లలకు సంపూర్ణ రక్షణ, వారిలో విశ్వాసం, అభివృద్ధికి అవసరమైన చర్యలు తీసుకోవడం ఈ కేంద్రాల లక్ష్యమని వివరించారు. పోక్సో, జువైనల్ చట్టాల ఆచరణలో కొన్ని సమస్యలు ఎదురవుతున్నాయని సీఎం అభిప్రాయపడ్డారు. ఆ చట్టాలు బాధితులకు ఎలాంటి హాని కలిగించకుండా, వారి భవిష్యత్తుకు సంపూర్ణ రక్షణ ఉండాలని సీఎం ఆకాంక్షించారు. సోషల్ మీడియా ద్వారా పిల్లలపై జరిగే దురాగతాలు, దుర్వినియోగం చేస్తున్న వారి పట్ల కఠినంగా వ్యవహరించాలని అన్నారు. ఇందుకు అవసరమైన చర్యలు తీసుకునేందుకు తమ ప్రభుత్వం సిద్ధం ఉందని చెప్పారు. న్యాయం కేవలం కోర్టుల్లోనే కాకుండా ప్రతి దశలోనూ రక్షణ ఉండాలని అన్నారు. సదస్సులో సుప్రీంకోర్టు జడ్జి జస్టిస్ సూర్యకాంత్, హైకోర్టు జడ్జిలు, రాష్ట్ర డీజీపీ జితేందర్ రెడ్డి, పోలీసు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.



# సీతక్కకు బెదిరింపు లేఖ.. మావోయిస్టుల కొత్త ట్విస్ట్!

- మంత్రి సీతక్కకు బెదిరింపు లేఖపై తీవ్ర దుమారం
- వారం క్రితం వైరల్ అయిన మావోయిస్టుల పేరిట లేఖ
- తాజాగా తెరపైకి వచ్చిన మరో సంచలన లేఖ
- ఆ లేఖ తాము రాయలేదని స్పష్టం చేసిన మావోయిస్టు పార్టీ

**హైదరాబాద్ పెన్ పవర్:** రాష్ట్ర మంత్రి సీతక్కను హెచ్చరిస్తూ కొన్ని రోజుల క్రితం విడుదలైన మావోయిస్టుల లేఖ తెలుగు రాష్ట్రాల్లో కలకలం రేపిన విషయం విదితమే. అయితే, ఈ వ్యవహారంలో తాజాగా కీలక మలుపు చోటుచేసుకుంది.

ఆ లేఖను తాము విడుదల చేయలేదని మావోయిస్టు పార్టీయే స్వయంగా ప్రకటించింది. వారం క్రితం మంత్రి సీతక్కను హెచ్చరిస్తూ మావోయిస్టుల పేరుతో ఒక లేఖ వెలుగులోకి వచ్చింది. ఇది మీడియాలో, సామాజిక మాధ్యమాల్లో విపరీతంగా ప్రచారమైంది. ఈ పరిణామంతో రాజకీయ వర్గాల్లోనూ ఆందోళన వ్యక్తమైంది. అయితే, ఈ లేఖపై మొదటి నుంచి కొన్ని సందేహాలు వ్యక్తమవుతున్న తరుణంలో మావోయిస్టు పార్టీయే దీనిపై స్పష్టత ఇచ్చింది. సీతక్కను ఉద్దేశించి తాము ఎలాంటి లేఖ రాయలేదని తేల్చిచెబుతూ మావోయిస్టు పార్టీ తాజాగా ప్రకటన విడుదల చేసింది. మావోయిస్టు పార్టీయే స్వయంగా ఖండించడంతో ఆ మొదటి లేఖను ఎవరు సృష్టించారు? వారి ఉద్దేశం ఏంటి? అనే దానిపై చర్చ జరుగుతోంది.

వివరాలు 2లో..

# మూడేళ్లలో అమరావతి తొలి దశ నిర్మాణం పూర్తి



**హైదరాబాద్ పెన్ పవర్:** రాజధాని అమరావతిలో స్మార్ట్ ఇండస్ట్రీస్, స్పోర్ట్స్ సిటీ, అంతర్జాతీయ విమానా శ్రయం కోసమే 10వేల ఎకరాలు అవసరమవు తుందని మంత్రి నారాయణ అన్నారు. భూ సేకరణ వల్ల రైతులు నష్టపోతారనే ఉద్దేశంతోనే భూ సమీకరణకు వెళ్తున్నట్లు తెలిపారు. అమరా వతి రెండో దశ భూ సమీకరణకు ఇప్పటికే 7 గ్రామాల పరిధిలో 20 వేల ఎకరాలు ఇచ్చేం దుకు రైతులు సమ్మతించినట్లు తెలిపారు. ఉండ వల్లిలోని సీఎం క్యాంప్ కార్యాలయంలో ముఖ్య మంత్రి చంద్రబాబు అధ్యక్షతన నిర్వహించిన సీఆర్డీఏ 50వ అథారిటీ సమావేశంలో 7 అంశాలకు ఆమోదం తెలిపినట్లు నారాయణ వెల్లడించారు. స్మార్ట్ ఇండస్ట్రీస్, స్పోర్ట్స్ సిటీ ఏర్పాటుకు మరో 2,500 ఎకరాల చొప్పున కేటాయించేందుకు సీఎం అంగీకరించారని వివరించారు.

వివరాలు 2లో..

# ఐదేళ్లు అరాచకాలు చేసి.. ఇప్పుడు నీతులు చెబుతున్నారా?



**పెన్ పవర్ డెస్క్:** వైకాపా ఖాళీ అవడం ఖాయమని రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. వైకాపా నాయకులు అధికారం కోల్పోవడంతో మతిభ్రమించి మాట్లాడుతున్నారని మండిపడ్డారు. ఐదేళ్లు అరాచకాలు చేసి, ప్రజలను పీడించుకొని తిని.. నీతులు చెబుతున్నారని ధ్వజమెత్తారు. త్వరలో వైకాపా కార్యాలయానికి టూ-లెట్ బోర్డు పెట్టబోతున్నారని.. అందుకే ఆందోళనలో ఆ పార్టీ నాయకులు ఏదేదో మాట్లాడుతున్నారని అన్నారు. బియ్యం కొట్టేసిన దొంగతో ప్రెస్ మీట్ పెట్టించడం సిగ్గుమాలిన చర్య అని పేర్కొన్నారు. దొంగలతో ప్రయాణం చేస్తున్న జగన్ రెడ్డి.. పెద్ద దొంగ అని మంత్రి అన్నారు. సింగయ్య మృతికి సంబంధించి విజువల్స్ అంతా క్లియర్‌గా ఉంటే తమకు ఎలాంటి సంబంధం లేదని జగన్ రెడ్డి

వివరాలు 2లో..

## భాగ్యనగరాన్ని ముంచెత్తిన భారీ వర్షం..

# రోడ్లన్నీ జలమయం

- హైదరాబాద్ నగరంలో పలుచోట్ల కుండపోత వర్షం
- బేగంబజార్, కోఠి, ఖైరతాబాద్ సహా ప్రధాన ప్రాంతాలు జలమయం
- రోడ్లపై నీరు చేరడంతో వాహనదారులకు తీవ్ర ఇబ్బందులు
- పలు ముఖ్యమైన రహదారులపై నిలిచిపోయిన ట్రాఫిక్
- పనులపై బయటకు వెళ్లిన ప్రజలు తీవ్ర అవస్థలు పడ్డారు



**హైదరాబాద్ పెన్ పవర్:** భాగ్యనగరంలో శనివారం సాయంత్రం భారీ వర్షం కురిసింది. ఆకస్మికంగా కురిసిన కుండపోత వర్షానికి నగరంలోని పలు ప్రధాన ప్రాంతాలు జలమయమ య్యాయి. కార్యాలయాలు, ఇతర పనుల నుంచి ఇళ్లకు తిరిగి వెళ్లే నగరవాసులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. నగరంలోని కోఠి, బేగంబజార్, అబిడ్స్, సుల్తాన్ బజార్, బషీర్ బాగ్, నాంపల్లి,

వివరాలు 2లో..

# ట్రంప్‌కు మోదీ తలొగ్గుతారు.. గోయల్ గుండెలు బాదుకుంటారు

- అమెరికా సుంకాలకు ప్రధాని మోదీ తలొగ్గుతారని రాహుల్ విమర్శ
- మంత్రి పీయూష్ గోయల్ గుండెలు బాదుకోవడం ఖాయమన్న రాహుల్
- జులై 9 గడువులోగా భారత్-అమెరికా మధ్య వాణిజ్య ఒప్పందంపై తీవ్ర చర్చలు
- గడువుల కోసం ఒప్పందాల్లో తొందరపడబోమని స్పష్టం చేసిన కేంద్రం

**హైదరాబాద్ పెన్ పవర్:** అమెరికాతో వాణిజ్య ఒప్పందం విషయంలో ప్రధాని నరేంద్ర మోదీ ప్రభుత్వంపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ విధించిన సుంకాలకు ప్రధాని మోదీ తలొగ్గుతారని, ఈ విషయంలో కేంద్ర మంత్రి పీయూష్ గోయల్ గుండెలు బాదుకోవడం తప్ప ఏమీ చేయలేరని ఆయన వ్యాఖ్యానించారు. తన మాటలను రాసిపెట్టుకోవా లంటూ సవాల్ విసిరారు. మూడు నెలల క్రితం భారత్‌పై అమెరికా 26 శాతం సుంకాలు

వివరాలు 2లో..



## శేషాచలం ఫారెస్ట్ లో 'పుష్ప' సీన్...

# పోలీసులపై స్మగ్లర్ల దాడి



- శేషాచలంలో పోలీసులపై ఎర్రచందనం స్మగ్లర్ల ఎదురుదాడి
- అన్నమయ్య జిల్లా సుండుపల్లి మండలంలో చోటుచేసుకున్న ఘటన
- తమిళనాడుకు చెందిన స్మగ్లర్ గోవిందన్‌ను అరెస్ట్ చేసిన పోలీసులు
- రూ. 80 లక్షల విలువైన 26 ఎర్రచందనం దుంగలు స్వాధీనం
- తప్పించుకున్న మరో 10 మంది కోసం ముమ్మర గాలింపు
- స్మగ్లర్ల నుంచి కత్తులు, గొడ్డళ్లు స్వాధీనం చేసుకున్న అధికారులు

వివరాలు 2లో..

# తెలంగాణ బీజేపీ నూతన అధ్యక్షుడిగా రామచందర్‌రావు బాధ్యతల స్వీకరణ

- తెలంగాణ బీజేపీ పగ్గాలు చేపట్టిన ఎన్. రామచందర్‌రావు
- హాజరైన కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి, ఎంపీ డీకే అరుణ
- గజమాలతో రామచందర్‌రావుకు ఘన సత్కారం
- బాధ్యతల స్వీకరణకు ముందు ఆలయాల్లో ప్రత్యేక పూజలు



**హైదరాబాద్ పెన్ పవర్:** బీజేపీ తెలంగాణ రాష్ట్ర నూతన అధ్యక్షుడిగా సీనియర్ నేత ఎన్. రామచందర్‌రావు శనివారం బాధ్యతలు చేపట్టారు. హైదరాబాద లోని పార్టీ కార్యాలయంలో జరిగిన

వివరాలు 2లో..

# చర్చకు మేం సిద్ధం.. కేసీఆర్‌ను అసెంబ్లీకి రమ్మనండి



**హైదరాబాద్ పెన్ పవర్:** బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్‌పై మంత్రి పొన్నం ప్రభాకర్ ఫైర్ అయ్యారు. బనకచర్ల ఇష్యూ, రాష్ట్రంలో అమలు చేస్తున్న ప్రభుత్వ పథకాలకు సంబంధించి ప్రతిపక్ష నాయకుడు కేసీఆర్ శాసనసభ స్పీకర్‌కి లేఖ రాస్తే అసెంబ్లీలో చర్చకు సిద్ధమని సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు. విదేశాలకు వెళ్లడంతో ఈ విషయం కేటీఆర్‌కి తెలియకపోవచ్చని ఎద్దేవా చేశారు. తెలంగాణ ప్రజలకు వాస్తవాలు తెలియాలంటే దేవాలయం లాంటి అసెంబ్లీలో చర్చ జరగాలి.

వివరాలు 2లో..

# మనుషుల్ని చంపడమే ఆయన పని

## పుతిన్‌పై ట్రంప్ ఆగ్రహం

- ట్రంప్, పుతిన్ మధ్య విఫలమైన శాంతి చర్చలు
- పుతిన్‌పై తీవ్ర వ్యాఖ్యలు చేసిన డొనాల్డ్ ట్రంప్
- యుద్ధ విరమణ ప్రతిపాదనను తిరస్కరించిన రష్యా
- చర్చలు ముగిశాక ఉక్రెయిన్‌పై పెరిగిన దాడులు
- గంటపాటు మాట్లాడినా ఎలాంటి పురోగతి లేదని ట్రంప్ వెల్లడి
- ఇప్పటికి ఆరుసార్లు భేటీ అయినా ఫలితం శూన్యం



**హైదరాబాద్ పెన్ పవర్:** ఉక్రెయిన్ యుద్ధాన్ని నిలువరించేందుకు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేసిన ప్రయత్నాలు మరోమారు విఫలమయ్యాయి. రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌తో జరిపిన చర్చల్లో ఎటువంటి పురోగతి లేకపోవడంతో ట్రంప్ తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. పుతిన్‌పై ఆయన తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ఇరువురు నేతలు దాదాపు గంటసేపు ఫోన్ లో సంభాషించారు.

వివరాలు 2లో..

## ఎడిటర్ వ్యూ

# మారలేదుగా అంతేనా?

వైసీపీలో నాయకత్వంపై నేతలకు ఇంకా నమ్మకం కలగడం లేదు. జనంలో పార్టీ పట్ల కొంత పాజిటివ్ వేవ్స్ కనిపిస్తున్నా అది నిలబెట్టుకుంటారన్న నమ్మకం నేతలకు లేదు. అందుకు నాయకత్వ వైఖరి కారణం. జగన్ ఇంకా తన పాత వైఖరిని అవలంబిస్తున్నారు. కోటరీ మధ్యనే ఆయన ఇంకా కూరుకుపోయి ఉన్నారు. అనేక మంది నేతలు కోటరీపై విమర్శలు చేస్తూ బయటకు వెళ్లిపోయాని జగన్ తీరు మారలేదని అంటున్నారు. అందుకు కారణం వారిని జగన్ బలంగా నమ్మడమేనని, అంతకు మించి వారి చేతుల్లో జగన్ ఉన్నారని నేతలకు స్పష్టమయింది. అందుకే నేతలు గతంలో మాదిరిగా ఉత్సాహంగా జగన్ పిలుపు నిచ్చిన కార్యక్రమాల్లో పాల్గొనడం లేదని అంటున్నారు.

**వాస్తవ పరిస్థితులు...**

జగన్ చుట్టూ ఇంకా కోటరీ చుట్టుముట్టి ఉందని, దాటిని దాటుకుని వెళ్లి వాస్తవ పరిస్థితులు చెప్పేందుకు వీలు కలగడం లేదంటున్నారు. తమ నియోజకవర్గాలు మాత్రమే కాదు రాష్ట్రంలో అనేక ప్రాంతాల్లో కార్యకర్తలు పడుతున్న ఇబ్బందులతో పాటు నేతలపై నమోదవుతున్న కేసులు ఒకవైపు పార్టీకి దూరం చేస్తుంటే మరొక వైపు కోటరీ తో జగన్ కు, లీడర్లకు మధ్య గ్యాప్ పెరిగిందంటున్నారు. పార్టీకి నాయకత్వం వహించేవారు జనంలో నిత్యం తిరిగే నేతల నుంచి ఫీడ్ బ్యాక్ తీసుకుంటే వాస్తవ పరిస్థితులు తెలుస్తాయి. దానికి అనుగుణంగా మార్పులు చేర్పులు చేసుకోవడానికి వీలుంటుంది. కానీ జగన్ నిర్వహిస్తున్న సమావేశాలన్నీ ఏకపక్షంగా సాగుతున్నాయన్నది ఎక్కువ మంది నాయకుల అభిప్రాయం.

**సీనియర్ నేతల సలహాలు...**

వైసీపీలో సీనియర్ నేతలకు కొదవ లేదు. రాజకీయ అనుభవం ఉన్నవాళ్లున్నారు. దశాబ్దాల నుంచి రాజకీయాలను ఒడిసిపట్టిన నేతలను కూడా జగన్ ఉపయోగించుకోవడం లేదంటున్నారు. సీనియర్ నేతలు అని కూడా చూడకుండా తాను చెప్పిందే వినాలని, కోటరీ చెప్పిన మాటలనే సమావేశాల్లో జగన్ చెబుతుండటంతో నేతలు చేష్టలుడిగి చూస్తున్నారు. గత ఎన్నికల్లో ఇంత దారుణంగా దెబ్బతిన్నప్పటికీ, కేవలం పదకొండు సీట్లకే పరిమితమయినా దానిపై కనీసం సమీక్షలు చేయకుండా, కారణాలు అన్వేషించకుండా భవిష్యత్ లో ఏం చేయాలన్న దానిపై సీనియర్ నేతలతో చర్చించకుండా కార్యక్రమాలను ప్రకటించడం పట్ల కూడా పలువురు నేతలు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు.

**వ్యతిరేకతపైనే...**

ఏడాది కాలంలోనే కూటమి ప్రభుత్వంపై వ్యతిరేకత వచ్చిందని, నాలుగేళ్లలో మరింత వ్యతిరేకత పెరిగి వైసీపీ విజయం ఖాయమని జగన్ అనుకుంటున్నారే తప్పించి ఫీల్డ్ లెవెల్లో పరిస్థితులను తెలుసుకుని దానికి అనుగుణంగా నిర్ణయాలు తీసుకోవాలన్న ధ్యాస కనిపించడం లేదని నేతలు వాపోతున్నారు. అందుకే దాదాపు ఎనభై శాతం మంది నేతలు కోటరీకి భయపడి అంటీ ముట్టనట్లు వ్యవహరిస్తూ, సమావేశాల్లో జగన్ చెప్పిన దానికి తలూపి వస్తున్నారని అంటున్నారు. నిజానికి గత వైసీపీ హయాంలో చేసిన తప్పులను తెలుసుకుని తిరిగి తాము అధికారంలోకి వస్తే వాటిని అమలు చేయమని ప్రజలకు భరోసా ఇవ్వాల్సిన సమయంలో అధికార పార్టీ వ్యతిరేకతపైనే జగన్ ఆధారపడి ముందుకు వెళుతున్నారంటున్నారు. అదే ఇప్పుడు ఫ్యాన్ పార్టీలో హాట్ టాపిక్ గా మారింది.

# చర్చకు మేం సిద్ధం.. కేసీఆర్‌ను అసెంబ్లీకి రమ్మనండి

- మొదటి పేజి తరువాయి

అసెంబ్లీలో చర్చకు సిద్ధమని సవాల్ చేయాల్సిన కేటీఆర్ ప్రెస్ క్లబ్?లో చర్చ చేద్దాం అంటున్నారు. ప్రెస్ క్లబ్?లో చర్చ చేయడం సరైన విధానం కాదు. తెలంగాణ ప్రజానీకానికి తెలియాలంటే అసెంబ్లీలోనే చర్చ జరగాలి. చర్చకు మేము సిద్ధమని స్పష్టం చేశారు. కేటీఆర్?కు సవాల్ విసురుతున్నా.. చర్చ బషీర్ బాగ్?లో కాదు శాసన సభలో చేద్దాం. ప్రత్యేక అసెంబ్లీ సమావేశం ఏర్పాటు చేయండని కేసీఆర్?తో లేఖ రాయించండి. కేసీఆర్?ను అసెంబ్లీకి వచ్చి చర్చలో పాల్గొనమని చెప్పండన్నారు. మేము చర్చకు బయపడే వాళ్లం కాదన్నారు. అసెంబ్లీకి రాకుండా బయట సవాళ్లు చేయడం ఏంటని ఫైర్ అయ్యారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలిచి చూపిస్తామని కేటీఆర్ వ్యాఖ్యలకు కౌంటర్ ఇచ్చారు. బనకచర్లకు పునాది వేసింది బీఆర్ఎస్.. బేసిన్లు, భేషజాలు లేవని ఏపీకి నీటిని కట్టబెట్టింది ఆ పార్టీనేనని ఆరోపించారు. గతంలో ఏపీ మాజీ సీఎం జగన్?తో నీటి ఒప్పందాలు చేసుకుంది ఎవరని ప్రశ్నించారు. పోతిరెడ్డిపాడు, బనకచర్లపై అప్పుడు మౌనంగా ఉన్నది ఎవరని నిలదీశారు. తెలంగాణకు అన్యాయం చేసింది ముమ్మాటికీ బీఆర్ఎస్ పార్టీనేనని విమర్శించారు.

# తెలంగాణ బీజేపీ నూతన అధ్యక్షుడిగా రామచందర్‌రావు బాధ్యతల స్వీకరణ

- మొదటి పేజి తరువాయి

ఈ కార్యక్రమానికి కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి, ఎంపీ డీకే అరుణతో పాటు పలువురు సీనియర్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడికి శుభాకాంక్షలు తెలిపిన నేతలు, ఆయన్ను గజమాలతో ఘనంగా సత్కరించారు. అంతకుముందు రామచందర్‌రావు తన నివాసం నుంచి పార్టీ శ్రేణులతో కలిసి భారీ ర్యాలీగా బయలుదేరారు. అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించే ముందు ఆయన ఉస్మానియా విశ్వవిద్యాలయంలోని సరస్వతీ దేవి ఆలయంలో, చారిత్రక చార్మినార్ వద్ద ఉన్న భాగ్యలక్ష్మి అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, అమ్మవార్ల ఆశీర్వాదం తీసుకున్నారు.

# చిన్నారుల కలల సాకారానికి అండగా నిలుస్తాం

- మొదటి పేజి తరువాయి

కమిషనర్‌ను ప్రాధేయపడ్డారు. ఈ విషయం మీడియా ద్వారా వెలుగులోకి రావడంతో మంత్రి లోకేశ్ దృష్టికి వెళ్లింది.

ఈ ఘటనపై ఆయన సోషల్ మీడియా వేదికగా స్పందించారు. "చిన్నారులు తమకు చదువు చెప్పించాలని కమిషనర్‌ను ప్రాధేయపడటం నన్ను కదిలించింది. వారి చదువుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాల్సిందిగా అక్కడి అధికారులను ఆదేశించాను" అని ఆయన తన పోస్టులో పేర్కొన్నారు. పేదరికం నుంచి బయటపడటానికి విద్య ఒక్కటే బలమైన సాధనమని లోకేశ్ అభిప్రాయపడ్డారు. జీవితంలో ఉన్నత స్థానాలకు చేరాలన్న కసి, పట్టుదల ఉంటే ఎలాంటి కష్టాలనైనా అధిగమించవచ్చని ఆయన అన్నారు. ఈ చిన్నారుల ఆశయ సాధనకు ప్రభుత్వం పూర్తి మద్దతు ఇస్తుందని స్పష్టం చేశారు. ఈ మేరకు ఓ వెబ్‌సైట్‌లో వచ్చిన కథనాన్ని కూడా ఆయన తన పోస్టుతో పాటు పంచుకున్నారు.

# ట్రంప్‌కు మోదీ తలొగ్గుతారు.. గోయల్ గుండెలు బాదుకుంటారు

- మొదటి పేజి తరువాయి

విధిస్తున్నట్లు ప్రకటించిన సంగతి తెలిసిందే. ఈ సుంకాల సస్పెన్షన్ గడువు జులై 9తో ముగియనుండటంతో ఆలోగా ఓ వాణిజ్య ఒప్పందాన్ని కుదుర్చుకునేందుకు ఇరు దేశాలు ప్రయత్నిస్తున్నాయి. ఈ నేపథ్యంలోనే రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలు రాజకీయంగా ప్రాధాన్యం సంతరించుకున్నాయి.

ఈ విమర్శలపై కేంద్ర వాణిజ్య శాఖ మంత్రి పీయూష్ గోయల్ స్పందించారు. అంతర్జాతీయ వాణిజ్య ఒప్పందాల విషయంలో భారత్ పటిష్ఠమైన విధానాలను అనుసరిస్తోందని స్పష్టం చేశారు. గడువులను చూసి కీలక ఒప్పందాలపై తొందరపడబోమని, ఇరు దేశాలకూ ప్రయోజనం చేకూరితేనే ముందుకెళ్తామని ఆయన తెలిపారు. ఈ ఒప్పందంలో భాగంగా వస్త్రాలు, ఆభరణాలు, రొయ్యలు, ప్లాస్టిక్స్ వంటి ఉత్పత్తులపై సుంకాల మినహాయింపును భారత్ కోరుతోంది. మరోవైపు ఎలక్ట్రిక్ వాహనాలు, పారిశ్రామిక వస్తువులు,

పాడి ఉత్పత్తులపై సుంకాలు తగ్గించాలని అమెరికా డిమాండ్ చేస్తోంది. అయితే, పాడి, వ్యవసాయ ఉత్పత్తులపై సుంకాలు తగ్గిస్తే దేశీయ రైతుల ప్రయోజనాలు దెబ్బతింటాయనే ఆందోళనల నేపథ్యంలో ఆ డిమాండ్లకు భారత్ అంగీకరించడం లేదు. ఇప్పటికే చర్చల నిమిత్తం అమెరికా వెళ్లిన భారత బృందం తిరిగిరావడంతో జులై 9లోగా ఓ మధ్యంతర ఒప్పందం కుదిరే అవకాశం ఉందని సమాచారం.

# శేషాచలం ఫారెస్ట్ లో 'పుష్ప' సీన్... పోలీసులపై స్మగ్లర్ల దాడి

శేషాచలం అడవుల్లో 'పుష్ప' సినిమా సీన్ కనిపించింది. ఎర్రచందనం స్మగ్లర్లు మరోసారి రెచ్చిపోయారు. అక్రమంగా తరలిస్తున్న ఎర్రచందనాన్ని అడ్డుకునేందుకు ప్రయత్నించిన పోలీసులపైనే ఎదురుదాడికి దిగారు. ఈ ఘటన అన్నమయ్య జిల్లా సుండుపల్లి మండలంలో తీవ్ర ఉద్రిక్తతకు దారితీసింది. ఈ దాడిలో ఒక స్మగ్లర్‌ను అరెస్ట్ చేసిన పోలీసులు, సుమారు రూ. 80 లక్షల విలువైన ఎర్రచందనం దుంగలను స్వాధీనం చేసుకున్నారు. వివరాల్లోకి వెళితే, సుండుపల్లి మండలం కావలిపల్లి సమీపంలోని అటవీ ప్రాంతంలో ఎర్రచందనం దుంగలను ఒక డంపింగ్ కేంద్రం నుంచి తరలిస్తున్నట్లు పోలీసులకు సమాచారం అందింది. దీంతో పోలీసులు ఆ ప్రాంతానికి చేరుకుని స్మగ్లర్లను పట్టుకునేందుకు ప్రయత్నించారు. అయితే, పోలీసులను చూసిన సుమారు 11 మంది స్మగ్లర్లు, కూలీలు వారిపై కత్తులు, గొడ్డళ్లతో దాడి చేసి తప్పించుకునేందుకు ప్రయత్నించారు. ఈ క్రమంలో పోలీసులు ధైర్యంగా వారిని ఎదుర్కొని, తమిళనాడుకు చెందిన గోవిందన్ అనే స్మగ్లర్‌ను అదుపులోకి తీసుకున్నారు. మిగిలిన 10 మంది అక్కడి నుంచి పరారయ్యారు. ఈ సందర్భంగా, రూ. 80 లక్షల విలువ చేసే 26 ఎర్రచందనం దుంగలతో పాటు, రెండు కత్తులు,

రెండు గొడ్డళ్లను స్వాధీనం చేసుకున్నట్లు అదనపు ఎస్పీ వెంకటాద్రి తెలిపారు. గోవిందన్‌పై గతంలోనూ ఇలాంటి నాలుగు కేసులు ఉన్నాయని ఆయన వెల్లడించారు. పరారైన స్మగ్లర్ల కోసం ప్రత్యేక బృందాలతో గాలింపు చర్యలు చేపట్టినట్లు ఆయన వివరించారు. తమిళనాడు నుంచి కొందరు వ్యక్తులు ఈ ప్రాంతంలో స్మగ్లింగ్‌కు పాల్పడుతున్నట్లు సమాచారం ఉండటంతో గ్రామాల్లో నిఘా పెంచామని పోలీసులు తెలిపారు.

# మూడేళ్లలో అమరావతి తొలి దశ నిర్మాణం పూర్తి

రాజధాని అమరావతిలో స్మార్ట్ ఇండస్ట్రీస్, స్పోర్ట్స్ సిటీ, అంతర్జాతీయ విమానా శ్రయం కోసమే 10వేల ఎకరాలు అవసరమవు తుందని మంత్రి నారాయణ అన్నారు. భూ సేకరణ వల్ల రైతులు నష్టపోతారనే ఉద్దేశంతోనే భూ సమీకరణకు వెళ్తున్నట్లు తెలిపారు. అమరా వతి రెండో దశ భూ సమీకరణకు ఇప్పటికే 7 గ్రామాల పరిధిలో 20 వేల ఎకరాలు ఇచ్చేం దుకు రైతులు సమ్మతించినట్లు తెలిపారు. ఉండ వల్లిలోని సీఎం క్యాంప్ కార్యాలయంలో ముఖ్య మంత్రి చంద్రబాబు అధ్యక్షతన నిర్వహించిన సీఆర్‌డీఏ 50వ అథారిటీ సమావేశంలో 7 అంశాలకు ఆమోదం తెలిపినట్లు నారాయణ వెల్లడించారు. స్మార్ట్ ఇండ స్ట్రీస్, స్పోర్ట్స్ సిటీ ఏర్పాటుకు మరో 2,500 ఎకరాల చొప్పున కేటాయించేందుకు సీఎం అంగీక రించారని వివరించారు. అమరావతిలో 5 స్టార్ హోటళ్లకు అనుబంధంగా 10వేల మంది సామర్థ్యంతో కన్వెన్షన్ సెంటర్ కట్టే సంస్థలకు అదనంగా 2.5 ఎకరాలు, 7,500 మంది సామర్థ్యంలో కన్వెన్షన్ సెంటర్ కట్టే సంస్థలకు మరో 2 ఎకరాలు ఇవ్వాలని నిర్ణయించారు. రాజధాని నిర్మాణానికి అవసరమైన ఇసుకను కృష్ణా నదిలో తవ్వుకునేలా సీఆర్‌డీఏకు అనుమతులు మంజూరు చేశారు. ప్రణాళిక ప్రకారం వచ్చే మూడేళ్లలో రాజధాని అమరావతి తొలి దశ నిర్మాణం పూర్తవుతుందని నారాయణ స్పష్టం చేశారు.

# భాగ్యనగరాన్ని ముంచెత్తిన భారీ వర్షం.. రోడ్లన్నీ జలమయం

- మొదటి పేజి తరువాయి

హిమాయత్ నగర్, నారాయణ గూడ, లక్డీకాపుల్, ఖైరతాబాద్, ట్యాంక్ బండ్ వంటి కీలక ప్రాంతాల్లో రహదారులు నీటితో నిండిపోయాయి. రోడ్లన్నీ చెరువులను తలపించడంతో వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. లోతట్టు ప్రాంతాలు నీట మునిగాయి. వర్షం కారణంగా వాహనదారులు, పాదచారులు గంటల తరబడి ట్రాఫిక్‌లో చిక్కుకుపోయి అవస్థలు పడ్డారు.

# ఐదేళ్లు అరాచకాలు చేసి.. ఇప్పుడు నీతులు చెబుతున్నారా?

- మొదటి పేజి తరువాయి

తప్పిం చుకునే ప్రయత్నం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. సింగయ్య మృతితో ఎలాంటి సంబంధం లేనప్పుడు కుటుంబాన్ని ఎందుకు పరామర్శించారని మంత్రి ప్రశ్నించారు. కక్షపూరిత రాజకీయాలకు జగన్ కేరాఫ్ అడ్రస్‌గా మారిపోయారని విమర్శించారు.

# మనుషుల్ని చంపడమే ఆయన పని

- మొదటి పేజి తరువాయి

ఈ చర్చల అనంతరం ట్రంప్ మీడియాతో మాట్లాడుతూ, "పుతిన్ మారరు. ఆయనకు మనుషులను చంపుతూనే ఉండాలని ఉంది. ఇది ఏమాత్రం మంచిది కాదు" అంటూ ఆగ్రహం వెలిబుచ్చారు. "ఈ రోజు మా చర్చల్లో ఎలాంటి పురోగతి లేదు. ఉక్రెయిన్ విషయంలో నేను ఏమాత్రం సంతృప్తిగా లేను" అని తన నిరాశను వ్యక్తం చేశారు.

తక్షణమే కాల్పుల విరమణ చేపట్టాలని ట్రంప్ చేసిన సూచనను పుతిన్ తిరస్కరించినట్లు ఆయన సహాయకుడు యూరీ ఉష్కోవ్ ధృవీకరించారు. యుద్ధంలో తమ లక్ష్యాలను సాధించేందుకే కట్టుబడి ఉన్నామని రష్యా స్పష్టం చేసింది. అయితే, దౌత్యపరమైన పరిష్కారానికి సిద్ధంగా ఉన్నట్లు తెలిపింది. ఈ ఫోన్ కాల్ ముగిసిన కొద్దిసేపటికే రష్యా సేనలు ఉక్రెయిన్ రాజధాని కీవ్‌తో పాటు మరో 13 నగరాలపై భీకర దాడులకు దిగడం పరిస్థితి తీవ్రతను తెలియజేస్తోంది. ఉక్రెయిన్‌లో శాంతి స్థాపన కోసం ట్రంప్, పుతిన్ మధ్య చర్చలు జరగడం ఇది ఆరోసారి.

# గుడివాడ వన్ టౌన్ పీఎస్ కు వెళ్లిన కొడాలి నాని

### రావి వెంకటేశ్వరరావు వస్త్ర దుకాణంపై దాడి కేసులో బెయిల్

### షరతుల్లో భాగంగా గుడివాడ పీఎస్ కు వెళ్లిన కొడాలి నాని

### పీఎస్ లో సంతకం చేసిన మాజీ మంత్రి

వైసీపీ నేత, మాజీ మంత్రి కొడాలి నాని గుడివాడ వన్ టౌన్ పోలీస్ స్టేషన్ లో హాజరయ్యారు. ఓ కేసులో భాగంగా కోర్టు విధించిన ముందస్తు బెయిల్ షరతులను పాటిస్తూ ఆయన పోలీస్ స్టేషన్‌కు వచ్చి సంతకం చేసి వెళ్లారు. సార్వత్రిక ఎన్నికల తర్వాత కొంతకాలంగా రాజకీయాలకు దూరంగా ఉన్న ఆయన, ఇటీవల మళ్లీ గుడివాడలో కనిపిస్తున్నారు.

వివరాల్లోకి వెళితే, గుడివాడ మాజీ ఎమ్మెల్యే, వేర్ హౌసింగ్ కార్పొరేషన్ ఛైర్మన్ రావి వెంకటేశ్వరరావుకు చెందిన వస్త్ర దుకాణంపై దాడి జరిగిన ఘటనలో కొడాలి నానిపై కేసు నమోదైంది. ఈ కేసులో అరెస్ట్ కాకుండా ఉండేందుకు ఆయన హైకోర్టులో ముందస్తు బెయిల్ కోసం దరఖాస్తు చేసుకున్నారు. అయితే, కింది కోర్టులోనే బెయిల్ తీసుకోవాలని హైకోర్టు సూచించడంతో, ఆయన గుడివాడ కోర్టును ఆశ్రయించారు. అక్కడ అవసరమైన పత్రాలు సమర్పించగా, గుడివాడ కోర్టు ఆయనకు షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేసింది. ఆ షరతుల్లో భాగంగానే కొడాలి నాని ఈ రోజు వన్ టౌన్ పోలీస్ స్టేషన్‌కు వచ్చి సంతకం చేశారు. గతంలో ఆయన అరెస్ట్ అయ్యారంటూ వచ్చిన వదంతులను పోలీసులు అప్పుడే ఖండించిన విషయం తెలిసిందే. తాజా పరిణామంతో ఆయన బెయిల్ షరతులను పాటిస్తున్నట్లు స్పష్టమైంది.

# వెంకటేశ్వర స్వామి ఆలయంలో భారీ అన్న సమారాధన





**గాజువాక: పెన్ పవర్ , జూలై 05:**గరుడాద్రి కొండపై వెలసిన వైకుంఠ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రతి శనివారం నిర్వహించే అన్న ప్రసాద వితరణ ఆలయ ధర్మకర్త మంత్రి మంజుల, ఆలయ చైర్మన్ దొడ్డి రమణ నేతృత్వంలో ఆలయ సేవకులు వారి ఆర్థిక సహాయంతో అన్న ప్రసాద వితరణ జరిగినది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులు మాట్లాడుతూ ఉత్తరాంధ్రలో ఉత్తర ద్వారంలో వెలసిన వైకుంఠ వెంకటేశ్వర స్వామి వాంబే కాలనీ వైకుంఠ వెంకటేశ్వర స్వామి ఆలయం వైకుంఠ వెంకటేశ్వర స్వామి ఏడు వారాలు నిష్టతోతో పూజ చేసి ఏడు ప్రదర్శనలు స్వామి వారి ఆలయం చుట్టూ తిరిగి ప్రదర్శలు చేసి స్వామివారిని కోరిన కోర్కెలు తీర్చుతారని భక్తులకు ప్రగాఢ నమ్మకం. ఆలయ ప్రధాను అర్చకులు చామర్తి శ్రీనివాస ఆచార్యులు స్వామివారికి ప్రత్యేక అలంకరణ చేసి అభిషేకములు నిర్వహించారు.రేపు తొలి ఏకాదశి సందర్భంగా ఉదయం ఎనిమిది గంటల నుండి ఆలయ ప్రాంగణంలో పేద పండితుల సమక్షంలో తులసి పూజ కార్యక్రమం నిర్వహించబడును కావున భక్తులు యావన్మంది హాజరవ్వాల్సిందిగా నిర్వాహకులు తెలియజేశారు. ఈకార్యక్రమంలో పాంగ్రంగి జగరాజ్ ,పెంటకోట రాజు,కొవిరి జానకి, గొరుసు రామలక్ష్మి, దేవి టీచర్, తిప్పల స్వాతి,శరగడం సావిత్రిమ్మ, ఆర్. లత,గవర లక్ష్మి, నాగమణి, హిమజ, పద్మ, భవాని, కుమారి, రమ, గౌరీ, కల, బుజ్జమ్మ, లత,శ్రీలక్ష్మి, చాముండేశ్వరి, సంతోష్ ఆలయ కమిటీ సభ్యులు ఆలయ పోషకులు ఆలయానికి ఆర్థికంగా సహాయం చేసిన భక్తులందరూ పాల్గొన్నారు.



# జిఓ నెంబర్ 51 ప్రతులను దగ్ధం చేసిన ఆదివాసీ గిరిజన సంఘం నాయకులు.

- హైడ్రో పవర్ ప్రాజెక్టుల అనుమతులు రద్దు చెయ్యకపోతే పెద్ద ఎత్తున ఉద్యమాలు చేస్తాం. అన్న పి బల్దేవ్.




**పెన్ పవర్ హుకుంపేట జూలై5:**అల్లూరి సీతారామరాజు జిల్లా హుకుంపేట మండలం అనంతగిరి మండలంలోని పెదకోటలో హైడ్రో పవర్ ప్రాజెక్టు నిర్మాణానికి ప్రభుత్వం ఏకపక్షంగా తీసుకువచ్చిన జి ఒ నెంబర్ 51ని రద్దు చేయాలని, ఆదివాసీ గిరిజన సంఘం మండల కమిటి ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. అనంతరం జి వో పత్రాలను దగ్ధం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సంఘ జిల్లా ప్రధాన కార్యదర్శి పొద్దు బాల్దేవ్ మాట్లాడుతూ, ప్రభుత్వం ఆదివాసుల ప్రత్యేక హక్కులు, చట్టాలను తుంగలో తొక్కి 5వ షెడ్యూల్ ప్రాంతంలో గల అనంతగిరి మండలం పెదకోట గ్రామంలో హైడ్రో పవర్ ప్రాజెక్టు నిర్మాణానికి అదానీ కంపెనీకి అనుమతులు మంజూరు చేయడం దుర్మార్గమైన చర్య అని ఆయన మండిపడ్డారు
ప్రభుత్వం తక్షణమే. అనుమతులు వెనక్కి తీసుకోవాలని, ఏకపక్షంగా, దొడ్డిదారిన తీసుకువచ్చిన జి ఒ నెంబర్ 51 రద్దు చేయాలని వారు డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ప్రభుత్వం తీవ్రపరిణామలను ఎదుర్కోక తప్పదని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమానికి అధ్యక్ష కార్యదర్శులు,పి. సోమన్న,టి క్రిష్ణరావు సిపిఎం పార్టీ మండల కార్యదర్శి వి లక్ష్మణరావు. వైస్ ఎంపీపీ ఎస్. కొండలరావు సంఘ నాయకులు పి లింగమూర్తి, కె ఆనంద్ కుమార్ కె అప్పారావు తదితరులు పాల్గొన్నారు .

# నాణ్యత లేని. ఎన్ హెచ్ 516ఈ జాతీయ రహదారి పనులు

కొద్ది పాటి వర్షాలకే రూపాన్ని కోల్పోతున్న జాతీయ రహదారి.





**పెన్ పవర్,హుకుంపేట జులై 05** శనివారం హుకుంపేట ప్రధాన రహదారి కి అనుకుని వున్నా నూతన జాతీయ రహదారి నిర్మాణం నాసిరకంగా ఉందని బీజేవైఎం అరకు పార్లమెంట్ నాయకులు ధ్వజమెత్తారు, శనివారం బీజేవైఎం నాయకులు జాతీయ రహదారి నీ పరిశీలించారు, అనంతరం బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మినుముల గోపాల పాత్రుడు మాట్లాడుతూ గిరిజన ప్రాంతాన్ని జాతీయ రహదారులతో అభివృద్ధి చెయ్యాలని కేంద్రం లో నరేంద్ర మోదీ నేతృత్వం లోని భారత ప్రభుత్వం అరకు నుంచి రాజమండ్రి మీదుగా భద్రచలం వరకు జాతీయ రహదారి నిర్మాణం కోసం కోట్ల రూపాయల నిధులు విడుదల చేసిందన్నారు,అధికారుల పర్యవేక్షణ లోపం గా సంబంధిత గుత్తేదారు హుకుంపేట కు అనుకున్న వున్నా జాతీయ రహదారి నీ నాణ్యత లోపం గా నిర్మించారాని ధ్వజమెత్తారు , ఇటీవల కురిసిన చిన్న పాటి వర్షాలకే చాలా చోట్ల రోడ్డు బీటలు వారిందని తెలిపారు, క్వాలిటి కంట్రోల్ అధికారులు ఈ జాతీయ రహదారి నిర్మాణం ను ఒక్కసారి అయినా పరిశీలించారా అనీ ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు, జిల్లా కలెక్టర్ స్పందించి నాణ్యత ప్రమాణాలు పాటించని గుత్తేదారు పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు, లేని పక్షం లో జాతీయ రోడ్డు, భవన నిర్మాణ శాఖ మంత్రిత్వ శాఖకు పిర్యాదు చేస్తామని ఆయన.స్పష్టం చేశారు, ఈ కార్యక్రమం లో బీజేవైఎం జిల్లా అధ్యక్షులు గెమ్మెలి కొండ బాబు, బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి పాంగి మత్స్య కొండ బాబు, బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గొల్లోరి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# విమ్స్ అభివృద్ధి"సామర్థ్యం"తో సాధ్యం

**విమ్స్ అభివృద్ధి ఉత్తరాంధ్ర తో పాటు గోదావరి జిల్లాల ప్రజలకు కూడా ఉపయోగమే:ఎంపీ శ్రీ భరత్**

**విశాఖవిమ్స్ ప్రాంగణంలో సదరం సెంటర్,పలు అభివృద్ధి పనులు ప్రారంభోత్సవం**






**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్ విశాఖపట్నం జూలై 5:**కే, జి హెచ్ కంటే విమ్స్ ఆస్పత్రిలోనే రోగులకు సేవలందించేందుకు సామర్థ్యం ఎక్కువగా ఉందని విశాఖ ఎంపీ శ్రీ భరత్ అన్నారు. శనివారం విమ్స్ ఆసుపత్రి ఆవరణంలో నూతనంగా ఏర్పాటు చేసిన తల సేమియా అవార్డు,సదరం సెంటర్, లిఫ్ట్, దివిస్ లాబరేటరీ సహకారంతో ఏర్పాటుచేసిన మూడు ఆర్వో ప్లాంట్లను ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణ బాబు తో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కే జి హెచ్ విస్తరణ పరంగా చాలా చిన్నదని విమ్స్ ఆస్పత్రిని విస్తరణ చేసేందుకు వీలైనంత స్థలం అందుబాటులో ఉందన్నారు.. విమ్స్ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని విమ్స్ కు అవసరమైన అన్ని మౌలిక సదుపాయాలు, మానవ వనరులను సమకూర్చడం జరుగుతుందన్నారు. నగరంలోని దివ్యాంగులకు
సదరం పత్రాలు జారీలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని డిఆర్సి మీటింగ్ లో చర్చలు జరపటం జరిగిందని దీనిపై రాష్ట్ర ప్రభుత్వం స్పందించి విమ్స్ హాస్పిటల్ లో 30 స్లాట్లతో సదరం క్యాంపును ఏర్పాటు చేయడం జరిగింది.. మొదట విడతలో వారానికి ఒకరోజు మాత్రమే సదరం క్యాంపును ఏర్పాటు చేయటం జరిగిందని భవిష్యత్తులో వారానికి రెండు రోజులు క్యాంపు ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. విమ్స్ సామర్థ్యానికి అనుగుణంగా అభివృద్ధి జరగలేదని రాష్ట్ర ప్రభుత్వం సామర్థ్యాన్ని దృష్టిలో పెట్టుకొని విమ్స్ అభివృద్ధికి ప్రత్యేక దృష్టి సారించడం జరుగుతుందన్నారు. విమ్స్ డైరెక్టర్ రాంబాబు విమ్స్ అభివృద్ధికి విశేషంగా కృషి చేశారని కొనియాడారు.. అయితే విస్తరణ పరంగా విమ్స్ అభివృద్ధికి చేయాల్సింది ఇంకా చాలా ఉందన్నారు..విమ్స్ ఆస్పత్రి విశాఖకే కాకుండా ఉత్తరాంధ్ర గోదావరి జిల్లా ప్రజలకు కూడా ఇక్కడ వైద్యం అందించే విధంగా రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధి చేస్తామన్నారు. విమ్స్ అభివృద్ధిలో ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణ బాబు గారు విశేషంగా కృషి చేశారని మరింతగా ఆయన ఆధ్వర్యంలోనే అభివృద్ధి జరగాలని ఆకాంక్షించారు. భావితరాల మంచి కోసం కూటమి ప్రభుత్వం మౌలిక సదుపాయాలతో ఆసుపత్రులను అభివృద్ధి చేస్తామన్నారు. రాష్ట్ర ప్రభుత్వానికి సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్ళు గా ముందుకు వెళ్తాము అన్నారు.

**48 లక్షలతో 3 ఆర్ఓ ప్లాంట్లు ఏర్పాటు**

దివిస్ లేబరేటరీ సామాజిక బాధ్యతలో భాగంగా రూ .48 లక్షలతో విమ్స్ హాస్పిటల్ ఆవరణంలో మూడు ఆర్వో ప్లాంట్లను ఏర్పాటు చేయటం అభినందనీయమన్నారు. ఏడాది కాలం పాటు ప్లాంట్ల నిర్వహణ కూడా వారే బాధ్యత తీసుకోవడం హర్షించదగ్గ విషయం అన్నారు.. అనంతరం ప్లాంట్లలు నిర్వహణపై ఆసుపత్రి యజమాన్యం ప్రత్యేక దృష్టి సారించాలన్నారు.
ఈ కార్యక్రమంలో వెలగపూడి రామకృష్ణ బాబు, విమ్స్ డైరెక్టర్ డాక్టర్ కే రాంబాబు, డిప్యూటీ డైరెక్టర్ శ్రీనివాస్ కుమార్, దివిస్ లేబరేటరీ జనరల్ మేనేజర్ వైయస్ కోటేశ్వరరావు, మేనేజర్ డి సురేష్ కుమార్, 10 వ వార్డు కార్పొరేటర్ మద్దెల రామలక్ష్మి, 13 వా వార్డ్ కార్పొరేటర్ కెల్లా సునీత తదితరులు పాల్గొన్నారు

# 2200 పాఠశాలలో బేస్ లైన్ ఎగ్జామ్

గిరిజన సంక్షేమ శాఖ డి.డి ఎల్.రజని





**స్టాఫ్ రిపోర్టర్,పాడేరు/గూడెం కొత్త వీధి, పెన్ పవర్,జూలై 5:** జిల్లా కలెక్టర్ ఎ.ఎస్.దినేష్ కుమార్ ఆదేశాల మేరకు
జిల్లా వ్యాప్తంగా 2200 పాఠశాలల్లో విద్యార్థులకు శనివారం బేస్ లైన్ ఎగ్జామ్ నిర్వహించారు. విద్యార్థులు విద్యా ప్రమాణాలు పరిశీలించి ఎబిసిడి లుగా విభజించి విద్యా ప్రమాణాలు మెరుగుపరుస్తారు. ట్రైనీ కలెక్టర్ కె.చిరంజీవి నాగ వెంకట సాహిత్,గిరిజన సంక్షేమ శాఖ ఉప సంచాలకులు ఎల్.రజని పాడేరు మండలంలోని గిరిజన సంక్షేమ ఇంగ్లీషు మీడియం పాఠశాల,తలారిసింగి ప్రభుత్వ గిరిజన సంక్షేమ బాలుర ఆశ్రమ పాఠశాల,ఎం. బొడ్డాపుట్టు జిపిఎస్ పాఠశాల, దూరు వీది ఎంపిపి పాఠశాలలో జరుగుతున్న బేస్ లైన్ పరీక్షలను తనిఖీ చేసారు. ఎం.బొడ్డాపుట్టు పాఠశాల విద్యార్థుల కలసి మధ్యాహ్నం భోజనం చేసారు. పరీక్షా పత్రాల మూల్యాంకను సక్రమంగా చేసి విద్యార్థుల స్థాయిలను గుర్తించాలని ఉపాధ్యాయులను ఆదేశించారు.

# పెంపుడు శునకాలకు రేబిస్ నిరోధక టీకాలు

- జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి డాక్టర్.వి.జయరాజు



**స్టాఫ్ రిపోర్టర్,పాడేరు/గూడెం కొత్తవీధి,పెన్ పవర్,జూలై 5 :** ప్రపంచ జూనోసిస్ దినోత్సవం సందర్భంగా ఈనెల 6 వ తేదీన పెంపుడు శునకాలకు రేబిస్ వ్యాధి నిరోధక టీకాలు వేయించాలని జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి డాక్టర్. వి.జయరాజు శనివారం ఒక ప్రకటనలో తెలియ జేసారు. జిల్లాకు 3600 రేజిస్ వ్యాక్సిన్ డోసులను ప్రభుత్వం పంపిణీ చేసిందన్నారు. అన్ని మండల కేంద్రాలలో ఉన్న పశువుల ఆసుపత్రులకు రేబీస్ డోసులు పంపిణీ చేసామన్నారు. పెంపుడు శునకాలు ఉన్న యజమానులు పశువుల ఆసుపత్రులకు తమ శునకాలను తీసుకుని వచ్చి రేబిస్ టీకాలు వేయించాలని కోరారు. అవకాశాన్ని శునకాలను పెంచుతున్న యజమానులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

# పాడేరు రోడ్డు విస్తరణపై ఎమ్మెల్యే ధర్నా - ఆక్రమణల తొలగింపుపై కలెక్టర్ హామీ







**స్టాఫ్ రిపోర్టర్,పాడేరు/గూడెం కొత్తవీధి,పెన్ పవర్,జూలై 5:** అల్లూరి సీతారామరాజు జిల్లా ప్రధాన కేంద్రమైన పాడేరులో రోడ్డు విస్తరణ పనులు ఆపివేయడంపై స్థానిక వైఎస్ఆర్సీపీ ఎమ్మెల్యే మత్స్యరాస విశ్వేశ్వర రాజు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తూ రోడ్డుపై ధర్నాకు దిగారు. హైకోర్టు ఆదేశాల మేరకు తొలగింపు కార్యక్రమాలు ప్రారంభించిన అనంతరం అవి కొనసాగకపోవడంపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. వారం రోజుల పాటు మాత్రమే ఆక్రమణల తొలగింపు జరిగిందని, అనంతరం ఆరు వారాలుగా ఎటువంటి చర్యలు లేకపోవడం విచారకరమని ఎమ్మెల్యే అన్నారు. రోడ్డు విస్తరణ ప్రజల అభిప్రాయం మేరకే జరిగే పని అని, ఇది అభివృద్ధికి కీలకమని పేర్కొన్నారు. పాడేరు పాత బస్టాండ్ వద్ద స్థానికులతో కలిసి నిర్వహించిన ఈ ధర్నా నాలుగు గంటల పాటు కొనసాగింది. ఈ లోపు కురిసిన జోరు వానను కూడా లెక్క చేయకుండా రోడ్డుపైనే వర్షంలో తడుస్తూ భోజనాలు చేశారు. దీంతో ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం ఏర్పడి నాలుగు గంటల పాటు వాహనాలు నిలిచిపోయాయి. విషయం తెలుసుకున్న జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ సంఘటనా స్థలానికి చేరుకుని ఆందోళన చేస్తున్న ఎమ్మెల్యే మరియు స్థానికులతో చర్చించారు. వచ్చే సోమవారం కోఆర్డినేషన్ సమావేశం ఏర్పాటు చేసి ఆక్రమణల తొలగింపు కార్యక్రమాన్ని పునఃప్రారంభిస్తామని, హైకోర్టు ఆదేశాల ప్రకారమే అన్ని చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హామీ ఇచ్చారు. జిల్లా కలెక్టర్ హామీకి స్పందించిన ఎమ్మెల్యే విశ్వేశ్వర రాజు ధర్నాను విరమించారు. ఈ ధర్నాలో వైఎస్ఆర్సీపీ మండల అధ్యక్షుడు సిదరి రాంబాబు,మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడు వనుగు బసవన్న దొర,కించూరు సర్పంచ్ వంతల రాంబాబు, జిల్లా అధికార ప్రతినిధి సురేష్ కుమార్, పార్టీ సీనియర్ నేత సుబ్రహ్మణ్యం, రుడకోట పంచాయతీ సర్పంచ్ కాతరి సురేష్ కుమార్, మాజీ సర్పంచ్ మినుముల కన్నాపాత్రుడు, నేతలు గంగరాజు, గుల్లేలి లింగమూర్తి, ఈశ్వరరావు, బాబి తదితరులు పాల్గొన్నారు.

# ఏర్నిమాంబా ఆలయానికి రైల్వే స్థలం కేటాయించాలి

- పలుచోట్ల రైల్వే రక్షణ దళం ఏర్పాటు చేయాలి
- పాత పోస్ట్ఆఫీస్ వద్ద అధునాతన సౌకర్యాలతో సాటిలైట్ స్టేషన్ ఏర్పాటు చేయాలి
- జ్ఞానాపురం వద్ద ఫుట్ బ్రిడ్జ్ ఏర్పాటు చేయాలి
- చిలకపేట మరియు పలు ప్రాంతాల్లో రక్షణ కూడా నిర్మించాలి
- జ్ఞానాపురం వద్ద ఫుట్ బ్రిడ్జ్ ఏర్పాటు చేయాలి
- రైల్వే కళ్యాణ మండపాలలో సామాన్యులకు అందుబాటు ధరల్లో ధరలు సరళీకరించాలి



**విశాఖ దక్షిణం, పెన్ పవర్, జులై 05** :విశాఖపట్నం పాత పోస్టాఫీసు ఏరియా లో నిరుపయోగము గా నున్న కాంకేర్ కంటైనర్ లోడింగ్ స్టేషన్ ను విశాఖపట్నం పోర్ట్ మరియు స్థానిక నేతల సహకారముతో అన్ని మౌలిక వసతులతో కూడిన సాటిలైట్ రైల్వే స్టేషన్ గా అభివృద్ధి చేసిన యెడల ఆ ప్రాంత ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది మరియు ఆ ప్రాంతము కూడా చాల అభివృద్ధి చెందుతుంది. కావున సాటిలైట్ రైల్వే స్టేషన్ ను మంజూరు చేయవలసినదిగా కోరుచున్నాను మరియు ప్యాసింజర్ రైళ్లను సాటిలైట్ స్టేషన్ వరకు పొడిగించవలసినదిగా కోరుచున్నాను.దక్షిణ నియోజకవర్గం లో రైల్వే పరిసర ప్రాంతాలు నిరుపయోగముగా ఉన్నందున అక్కడ ఉన్న రైల్వే ట్రాక్ లపైనా మరియు ఆపివుంచిన కోచ్ లలో సమీప మురికివాడ ప్రాంతాల యువకులు మాదకద్రవ్యాలను వినియోగిస్తూ ఎన్నో అసాం ఘిక కార్యక్రమాలకు పాల్పడుతున్నారు. దీనివ లన అక్కడ నివసిస్తున్న ప్రజలు చాల ఇబ్బందు లకు గురి అగుచున్నారు. కావున ప్రజల భద్రత దృష్ట్యా ఈ ప్రాంతంలో రైల్వే రక్షణ దళం ర్ పి ఫ్ లేదా జి ఆర్ పి సిబ్బందిని వెంటనే మోహరిం చాలని కోరుచున్నాను.ఈ రైల్వే ఆస్తి చుట్టూ ఉన్న సరిహద్దు గోడ బాగా పాడైపోయి విరిగి పోయినది, దీనివలన అనధికార వ్యక్తులు సులభంగా చొరబడి ఆ ప్రాంతములో చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు ఉపయోగిస్తున్నారు, ముఖ్యంగా చిలకపేట ప్రాంతంలో సరిహద్దు గోడను పునర్నిర్మించవలసినదిగా కోరుచున్నా ను. ఇంకా అతిక్రమణదారులను నిరోధించడాని కి హెచ్చరిక బోర్డులు, ప్రాంగణం చుట్టూ వీధి దీపాల ఏర్పాటు మరియు సురక్షితమైన ప్రవేశ ద్వారం కూడా ఏర్పాటు చేయవలసినదిగా కోరుచున్నాను.జ్ఞానాపురంలో రైల్వేస్టేషన్ కు అతి సమీపములో నున్న ఎర్నిమాంబ దేవాల యమునకు సుదూర ప్రాంతముల నుండి భక్తులు మ్రొక్కులు చెల్లించుకోవటానికి వస్తున్నందున అక్కడ చాలినంత స్థలము లేనందున భక్తులు తీవ్ర ఇబ్బందులు పడుచున్నారు కావున భక్తుల సౌకర్యార్థము గుడికి సమీపాన ఉన్న రైల్వే శాఖకు చెందిన కొంచము స్థలమును దేవాలయమునకు డొనేట్ చేయవలసినదిగా కోరుచున్నాను.విశాఖపట్నం రైల్వేస్టేషన్ పరిసరాలలో తగిన భద్రత లోకపో వటం వలన ఆ ప్రాంతము అంతా గంజాయి మూకలు మరియు ఆకతాయిలు ఆక్రమించి అనేక చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు, దొంగతనా లకు పాల్పడుతూ ప్రయాణికులకు తీవ్ర ఇబ్బం దులకు గురిచేస్తున్నందున తక్షణమే అక్కడ తగినంత భద్రతా సిబ్బంది ని ఏర్పాటు చేయవ లసినదిగా కోరుచున్నాను.రైల్వే కల్యాణమం డపం బుకింగులు ఆన్ లైన్ విధానములో జరు గుతున్నప్పటికీ దానిలో సిబ్బంది అనేక అవక తవకలకు పాల్పడుతున్నారనే ఆరోపణలు వచ్చుచున్నందున వాటిపై తగిన విచారణ జరిపి సరిచేయవలసినదిగా కోరుచున్నాను మరియు కళ్యాణమండపము నకు ప్రస్తుతము వసూలు చేస్తున్న అద్దె సామాన్యులకు అందు బాటులో లేనందున వారి సౌలభ్యము కొరకు అద్దెను తగ్గించవలసినదిగా కోరుచున్నాను.

విశాఖపట్నం రైల్వే జోన్ కార్యాలయములకు సంబంధించిన పనులు మరియు ఏర్పాట్లను త్వరితగతిన పూర్తి చేయవలసినదిగా కోరుచున్నాన విశాఖపట్నం లో పెరిగిన జనాభాకు అనుగుణముగా విశాఖపట్నం మీదుగా ప్రయా ణించే అన్ని రైళ్లలో రిజర్వేషన్ కోటా ను పెంపు దల చేయవలసినదిగా కోరుచున్నాను జ్ఞానా పురం అండర్ గ్రౌండ్ బ్రిడ్జి వద్ద కాంపౌండ్ వాల్ లేకపోవడం వలన అక్కడ నిత్యం అసాం ఘిక కార్యకలాపాలు జరుగుతున్నాయి , కావు న తక్షణమే రక్షణ గోడ నిర్మించాలని స్థానికులు కోరుచున్నారు. రైల్వే స్టేషన్ వెనుక గేట్ జ్ఞానా పురం రోడ్స్ , ఫుట్ ఓవర్ బ్రిడ్జిలు నిర్మాణం చేయాలనీ మరియు తగిన సెక్యూరిటీని సిబ్బందిని ఏర్పాటు చేయాలనీ స్థానికులు కోరుచున్నారు.స్థానికులకు రక్షణ కల్పించేం దుకు ప్రహరీ గోడను చావులమదుం బ్రిడ్జి నుండి జనతా బజార్ వరకు నిర్మించవలసినదిగా మనవి.దక్షిణ నియోజకవర్గ ప్రజలు పొల్యూషన్ నుండి నివారణ పొందేదుకు విశాఖ పోర్ట్ ట్రస్ట్ నుండి రేకులు పెంచి తొందరగా ఏరోజుకు అరోజు కార్గోను క్లియర్ చేయవలసినదిగా మనవి. పోర్ట్ అథారిటీ ఏరియాలలో జ్ఞానా పురం, చావులమదుము, అంబెడ్కర్ స్టాట్యూ తగిన సానిటరీ సిబ్బందిని నియమించవలసిన దిగా మనవి. పై అంశాలను పరిగణలో తీసుకొ ని వెంటనే పరిష్కరించవలసిందిగా ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ సందీప్ కి వినతి పత్రం అందజేశారు..

## 9న జరిగే దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలి



**నర్సీపట్నం, పెన్ పవర్ (జూన్ 05)** :ఈ నెల 9న జరిగే దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని నర్సీపట్నం ట్యాక్స్ పేయర్స్ అసోసియేషన్ అధ్యక్షులు కే.త్రిమూర్తులరెడ్డి పిలుపునిచ్చారు. శనివారం నర్సీపట్నంలో సమ్మె విజయవంతం చేయాలంటూ ప్రచార జాతను జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా త్రిమూర్తులరెడ్డి మాట్లాడుతూ కేంద్ర బిజెపి ప్రభుత్వం తెచ్చిన లేబర్ కోడ్స్ రద్దు చేయాలని, కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలని, 10 గంటల పని పెంపును ఉపసంహరించాలని, స్కీం వర్కర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, అసంఘటితరంగ కార్మికులకు సమగ్ర చట్టం చేయాలని, విశాఖ స్టీల్ ప్లాంట్ ను ప్రభుత్వం రక్షించాలని, రైతులు పండించే పంటలకు గిట్టుబాటు ధర చట్టం చేయాలని, ఉపాధి పని 200 రోజులు రోజుకి 600 రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ సిఐటియూ ఆధ్వర్యంలో ఈ సమ్మెను నిర్వహిస్తున్నామన్నారు. ఈ సమ్మెలో వివిధ రంగాల కార్మికులు, ఇతర ప్రజానీకం పొల్గని కష్టజీవుల సత్తా చూపించాలన్నారు. నర్సీపట్నం, రోలుగుంట, మాకవరపాలెం, నాతవరం, గొలుగొండ మండలాల్లో ఈ ప్రచార కార్యక్రమం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఈరెల్లి చిరంజీవి, కళాసి కార్మికులు పాల్గొన్నారు.

## పెంచిన విద్యుత్ చార్జీలు తగ్గించాలంటూ సిపిఐ ధర్నా




**నర్సీపట్నం, పెన్ పవర్ (జూన్ 05)** :పెంచిన విద్యుత్ చార్జీలను తక్షణమే తగ్గించాలని సిపిఐ జిల్లా కార్యదర్శి మాకిరెడ్డి రామునాయుడు డిమాండ్ చేశారు. విద్యుత్ భారాలు వ్యతిరేకిస్తూ సిపిఐ రాష్ట్ర వ్యాప్త నిరసనలో భాగంగా శనివారం నర్సీపట్నం మున్సిపాలిటీ పెదబొడ్డేపల్లి సెంటర్ నుండి ర్యాలీగా బయలు దేరి పెదబొడ్డేపల్లి విద్యుత్ సబ్ స్టేషన్ వద్ద ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా రామునాయుడు మాట్లాడుతూ పెంచిన విద్యుత్ చార్జీలు తగ్గించాలని, స్మార్ట్ మీటర్ల బిగించే కార్యక్రమాన్ని వెంటనే ఆపాలని, అదానీతో చేసుకున్న సోలార్ విద్యుత్ ఒప్పందాలు వెంటనే రద్దు చేసుకోవాలని డిమాండ్ చేశారు. సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బాలేపల్లి వెంకటరమణ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన సంవత్సరంలోనే నాలుగు సార్లు విద్యుత్ చార్జీలు పెంచారని, ఈ సర్దుబాటు చార్జీల మొత్తం 15485 కోట్ల రూపాయలు సామాన్య ప్రజానీకంపై మోయలేని భారం పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ భారం రాబోయే 25 సంవత్సరాలకు లక్షా పదివేల కోట్ల రూపాయలు భారం పడుతుందని, కావున సోలార్ విద్యుత్ ఒప్పందాలు వెంటనే విరమించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో నర్సీపట్నం సిపిఐ టౌన్, రూరల్ కార్యదర్శులు గొల్లు గురుబాబు, ఎం.లక్ష్మి, జిల్లా సమితి సభ్యులు జి.రాధాకృష్ణ వెలుగుల అర్జునరావు, మేకా భాస్కరరావు, దాసరి భవాని, గిరిజన సమాఖ్య జిల్లా కార్యదర్శి కూడా అప్పన్న దొర, రైతు సంఘం జిల్లా నాయకులు పులగం రమణాజీ మర్రి అప్పలనాయుడు, ప్రజానాట్యమండలి నాయకులు శెట్టి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## మలేరియా నియంత్రణకు విస్తృతంగా చర్యలు..

- గంబూషియా చేపలను విడుదల చేసిన..
- డిఎంహెచ్ఓ డాక్టర్ భాస్కరరావు..



**కురుపాం / పార్వతీపురం, పెన్ పవర్, జూలై 5:** జిల్లాలో మలేరియా నియంత్రణ ధ్యేయంగా లక్ష గంబూషియా చేపలను మొదటి విడతగా సరఫరా చేశామని జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎస్. భాస్కరరావు అన్నారు. ఈ మేరకు కొత్తవలస చెరువులో శనివారం ఆయన గంబూషియా చేపలను విడుదల చేశారు. జిల్లాలో ముందుగా గుర్తించిన 178 చెరువుల్లో విడుదల చేయడం జరిగిందన్నారు. కార్యక్రమంలో డాక్టర్ భాస్కరరావు మాట్లాడుతూ చెరువులో ఉన్న దోమల లార్వా లు తినడం గంబూషియా చేపల ప్రత్యేకత అని తెలిపారు.తద్వారా మలేరియా,డెంగ్యూ లకు కారణమైన దోమల వృద్ధి కుంటుపడుతుందన్నారు. ఇప్పటికే 915 గ్రామాల్లో ఐఆర్ఎస్ మొదటి దశ స్ప్రేయింగ్ పూర్తి చేశామని,ప్రస్తుతం రెండో విడత జిల్లా వ్యాప్తంగా కొనసాగుతుందన్నారు. వైద్య సిబ్బంది క్షేత్ర స్థాయిలో అప్రమత్తంగా ఉంటూ జ్వర నిర్ధారణ పరీక్షలు,మందులు అందుబాటులో ఉంచాలన్నారు.ఎప్పటికపుడు ఫీవర్ సర్వే చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్సీడి%ు%ఆర్బిఎస్కె జిల్లా ప్రోగ్రాం అధికారి డాక్టర్ టి. జగన్మోహనరావు,ఏఎంఓ సూర్యనారాయణ,కన్సల్టెంట్ రామచంద్ర,సూపర్వైజర్ జయగౌడ్,వైద్య సిబ్బంది సుజాత,ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## ముంచంగిపుట్టు నూతన రేంజర్ గా మురళీకృష్ణ

- మండల కేంద్రంలో గల ఫారెస్ట్ రేంజర్ ఆఫీస్ లో నర్సరీ పరిశీలన.



**ముంచంగిపుట్టు, పెన్ పవర్, జూలై 05.**అల్లూరి జిల్లా, ముంచంగిపుట్టు మండలంలో ఫారెస్ట్ రేంజర్ గా ఎం మురళీకృష్ణ నూతనంగా బాధ్యతలు స్వీకరించారు. రెడ్ సండర్స్ యాంటి స్మగ్లింగ్ టాస్క్ ఫోర్స్ విభాగంలో పనిచేస్తూ తిరుపతి నుండి ముంచంగిపుట్టు రేంజర్ గా బదిలీపై వచ్చారు. ఈ సందర్భంగా శనివారం ఆయన మండల కేంద్రంలో గల ఫారెస్ట్ రేంజర్ కార్యాలయ ఆవరణములో నర్సరీని పరిశీలించారు. నూతన రేంజర్ గా వచ్చిన మురళీకృష్ణను సిబ్బంది స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ఎఫ్ఎస్ ఓ సిహెచ్ నారాయణ పడాల్, ఎఫ్ఎస్ఓ ఎం కార్తీక్, ఎఫ్ బిఓఎస్ కే శ్రీను, ఎఫ్ బిఓ రామారావు, అనుష తదితరులు పాల్గొన్నారు.

## రాత్రి పారిశుధ్య పనులను ఆకస్మికంగా తనిఖీ జీవీఎంసీ కమిషనర్




**విశాఖ దక్షిణం పెన్ పవర్ జూలై 5 :** నగరంలో పారిశుధ్య పనుల నిర్వహణలో అలసత్వం వహించరాదని జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ పేర్కొన్నారు. శుక్రవారం అర్ధరాత్రి ఆయన రామ టాకీస్, సౌత్ జైల్ రోడ్డు, సిరిపు రం ,పాండురంగాపురం, హార్బర్ పార్క్ రోడ్డు తదితర ప్రాంతాలలో పారిశుధ్య పనులను, 15 వ ప్యాకేజీ రాత్రి పారిశుధ్య పనులను ఆకస్మి కంగాతనిఖీ నిర్వహించారు జీవీఎంసీ కమిష నర్ మాట్లాడుతూ నగర సుందరీకరణలో భాగం గా నగరంలో పారిశుధ్య నిర్వహణలో ఆలస త్వం వహించరాదని ప్రజారోగ్య అధికారులను , పారిశుధ్య సిబ్బందిని ఆదేశించారు. పోర్టు రోడ్డు పాండురంగాపురంల తదితర ప్రాంతాలలో పారి శుద్ధ కార్మికుల ఏ ఏ ప్రదేశాలలో ఎంతమంది కార్మికులు విధులను నిర్వహిస్తున్నారో వారి విధి విధానాలను పరిశీలించారు. సౌత్ చైల్డ్ రోడ్డు మార్గంలో 15వ ప్యాకేజీ రాత్రి పారిశుధ్య పను లను తనిఖీ చేసి ,పారిశుధ్య కార్మికులతో మా ట్లాడుతూ నిత్యం రోడ్లపై, ఫుట్పాతలపై వ్యర్థా లు లేకుండా పరిశుభ్రపరిచి నగరాన్ని అందంగా తీర్చిదిద్దేందుకు చిత్తశుద్ధితో విధులు నిర్వహిం చాలని వారికి సూచించారు. నగరంలో ప్రతి రోడ్డులో వ్యర్థాలు లేకుండా శుభ్ర పరిచి వెనువెం టనే వాటిని డంపింగ్ యార్డ్ కు తరలించాలని అధికారులను ఆదేశించారు.

## బంగారు కుటుంబాలను తీర్చిదిద్దాలి..





**కురుపాం / పార్వతీపురం, పెన్ పవర్, జూలై 5 :** నియోజక వర్గంలో గుర్తించిన బంగారు కుటుంబాలను తీర్చిదిద్దాలని పార్వతీపురం ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి మరియు పార్వతీపురం సబ్ కలెక్టర్ అశు తోష్ శ్రీవాస్తవ అన్నారు. పార్వతీపురం నియోజక వర్గ స్థాయి విజన్ యాక్షన్ ప్లాన్ మరియు బంగారు కుటుంబం - మార్గదర్శి కార్యక్రమంపై శనివారం గిరి మిత్ర సమావేశ మందిరంలో సమావేశం జరిగింది. కుటుంబాలను మార్గదర్శి (గైడ్) తో సమన్వయం చేయాలని ఆయన అన్నారు. ప్రభుత్వం బంగారు కుటుంబాలను ఆన్లైన్ ద్వారా ఎంపిక చేసిందని, ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆయన అన్నారు. వివిధ రకాల సహాయక కార్యక్రమాలను మార్గదర్శి సహాయంతో అందిండం తద్వారా

కుటుంబాలను పేదరికం నుండి బయటకు తీసుకురావడం కార్యక్రమం లక్ష్యం అన్నారు. కుటుంబంలోని పేదరికాన్ని నిర్మూలించడానికి ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని అత్యంత ప్రాధాన్యతతో చేపట్టిందని ఆయన అన్నారు. కుటుంబం ఒక నిర్దిష్ట స్థాయికి చేరుకునే వరకు నిరంతర మద్దతు మరియు సమన్వయం చేయాలని ఆయన చెప్పారు. కుటుంబ అవసరాలను తెలుసుకోవడానికి మార్గదర్శితో సమన్వయం చేసుకోవడానికి కుటుంబాల అవసరాలను తెలుసుకొనుటకు సర్వేను నిర్వహించాలని ఆదేశించారు. ఇళ్లను మార్గదర్శితో మ్యాప్ చేయాలని ఆయన అన్నారు.

పార్వతీపురం శాసన సభ్యులు బోనెల విజయ చంద్ర మాట్లాడుతూ ప్రతి కుటుంబం సమాజంలో గౌరవంగా బ్రతకాలన్నారు. అందుకు ఆర్థికంగా ముందంజ వేయాలని, ఆయా కుటుంబాలకు అవసరమైన చేయుత అందించి పరిపుష్టి పొందుటకు కృషి చేయాలని సూచించారు.

ఈ సమావేశంలో డి.ఆర్.డి.ఏ ప్రాజెక్టు డైరెక్టర్ ఎం సుధారాణి, తదితరులు పాల్గొన్నారు.

## సురక్షిత ప్రసవమే ధ్యేయంగా గర్భిణిలకు వైద్య సేవలందించాలి






డిఎంహెచ్ఓ డాక్టర్ భాస్కరరావు...

**కురుపాం / పార్వతీపురం, పెన్ పవర్, జూలై 5,**మాతా,శిశు ఆరోగ్యంపై నిరంతర పర్యవేక్షణ ఉండాలని జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎస్. భాస్కరరావు ఆదేశించారు. ఆశా నోడల్ అధికారులకు శనివారం ఎన్జీఓ హోం లో నిర్వహించిన సమావేశంలో డాక్టర్ భాస్కరరావు మాతాశిశు ఆరోగ్య సేవలపై సమీక్షించారు. ఆర్సిహెచ్ మాతాశిశు నమోదులో ఏఎన్ఎం,ఆశా పనితీరు విశ్లేషించాలని, ఈ ఆశా యాప్ లో సూచికల వివరాలు పరిశీలించాలన్నారు. గర్భిణీలకు హిమోగ్లోబిన్, షుగరు పరీక్షలు(జిడిఎం), బిపి,క్షయ,సిఫిలిస్,ఈసిజీ పరీక్షలు తప్పనిసరని అన్నారు.గత సంవత్సర సేవలపై విశ్లేషించి పురోగతి దిశగా కృషి చేయాలన్నారు. రక్తహీనత గుర్తించిన గర్భిణీ,బాలింతలకు నివారణపై,సికిల్ సెల్ ఎనీమియా పరీక్షలపై దృష్టి సారించాలన్నారు.అన్ని పిహెచ్సీ ల్లో ప్రసవాలు తప్పనిసరిగా జరగాలన్నారు. పిహెచ్సీ ల వారీగా డెలివరీ నివేదికలను ప్రతీ నెలా సమీక్షిస్తామని అన్నారు.గిరిశిఖర,మారుమూల ప్రాంత గర్భిణీలను వసతి గృహాల్లో ముందస్తుగా చేర్చాలన్నారు.గర్భిణీ నమోదు ప్రక్రియ నుండి ప్రసవానంతరం వరకు పూర్తి స్థాయి ఆరోగ్య పరీక్షలు,పర్యవేక్షణ ఉండాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రోగ్రాం అధికారులు డాక్టర్ టి. జగన్మోహన్,డా రఘు,డా వినోద్,డా కౌశిక్,డిపిహెచ్ఎన్ఓ ఉషారాణి,డిపిఓ లీలారాణి తదితరులు పాల్గొన్నారు.

## దమ్ము శ్రీనివాసరావు సేవలను అభినందించిన కార్పొరేటర్ రాపర్తి కన్నా

**గోపాలపట్నం, పెన్ పవర్, జూలై 5 :** జీవీఎంసీ కార్మికుడు దమ్ము శ్రీనివాసరావు సేవలను జీవీఎంసీ 93వ వార్డు కార్పొరేటర్ రాపర్తి కన్నా అభినందించారు. తన వార్డు కార్యాలయంలో జీవీఎంసీ కార్మికుడు దమ్ము శ్రీనివాసరావు ఒక చూపులేకపోయినా విధుల్లో చేస్తున్న సేవలు ప్లాస్టిక్ నిషేధంపై వాహనంపై సొంతంగా మెగా ఫోన్ ఏర్పాటు చేసుకొని, ప్రజలకు గత 6 నెలలుగా అవగాహన కల్పిస్తున్న శ్రీనివాసరావుని కార్పొరేటర్ కన్నా తన కార్యాలయంలో పుష్పగుచ్ఛంతో అభినందనలు తెలియజేశారు. అంతేకాకుండా వైద్యఖర్చులు నిమిత్తం రూ.2 వేలు రూపాయలు సహాయం అందించి, 93వ వార్డులో కూడా ప్లాస్టిక్ నిషేధంపై తనవంతుగా ప్రజలకు అవగాహనా కల్పిస్తానని తెలిపారు



# పరిశుభ్రత పారిశుద్ధ్యం పై సదస్సు.

మండల పరిషత్ అభివృద్ధి అధికారి లవరాజు.

**అరకులోయ పెన్ పవర్ 5:** రక్షిత మంచినీరుపై అవగాహన కలిగి ఉండాలని. నిత్యం పరిశుభ్రత పారిశుద్ధ్యం చెత్త సేకరణపై ప్రజలకు అవగాహన ఉండాలని. అరకులోయ మండల అభివృద్ధి అధికారి లవరాజు శనివారం ఒక పత్రిక ప్రకటనలో ప్రజలకు అవగాహన సదస్సు నిర్వహించారు. ప్రత్యేక పారిశుధ్య నిర్వహణ ప్రతి రోజు చెత్త సేకరణ. వర్షాకాలంలో ప్రజలు త్రాగనీరుపై తీసుకోవాల్సిన జాగ్రత్తలు పై మండల పరిషత్తు అభివృద్ధి అధికారి లవరాజు, ఉప మండల అభివృద్ధి అధికారి కేఏవి సత్యనారాయణ ప్రజలకు అవగాహన సదస్సు నిర్వహించారు. మండలలో పంచాయతీ కార్యదర్శులు అందరూ కలిసి గన్నెల పంచాయతీలో అమలుగూడ,గన్నెల,ఆర్కేనగర్, గ్రామాలను సందర్శించి అక్కడ గ్రామస్తులకు ప్రతిరోజు చెత్త సేకరణ కోసం గ్రామాలు పరిశుభ్రంగా ఉంచుట కోసం, వర్షాకాలం అయినందున వర్ష కాలంలో వచ్చే పలు రకాల వ్యాధులు వాటికి గల కారణాలు వారికి తెలిపారు., త్రాగునీరును ప్రతి ఒక్కరూ కాచి చల్లార్చిన నీరు మాత్రమే త్రాగాలని,దీని ద్వారా వచ్చే డెంగ్యూ,మలేరియా టైఫాయిడ్,కలరా, నీటి ద్వారా వచ్చే వ్యాధుల బారిన పడకుండా ఆరోగ్యాన్ని కాపాడు కోవలసిందిగా గ్రామాల్లోసదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్లు సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## లోక్ అదాలత్ లో 116 కేసులు రాజీ...




**కురుపాం / పార్వతీపురం, పెన్ పవర్, జులై 5:** జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమంలో 116 కేసులను ఇరువురి అంగీకారంతో రాజీ చేయడం జరిగిందని రెండవ అదనపు జిల్లా జడ్జి ఎస్. దామోదరరావు అన్నారు. శనివారం జిల్లా కోర్టు ప్రాంగణంలో ఏర్పాటు చేసిన జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోర్టుల్లో పెండింగ్ లో ఉన్న కేసులను సామరస్యపూర్వకంగా పరిష్కరించుకోవడానికి లోక్ అదాలత్ మంచి మార్గదర్శిగా ఉపయోగపడుతుందన్నారు. సివిల్, రాజీ పడదగిన క్రిమినల్ కేసులు, మోటార్ ప్రమాద పరిహార కేసులు, ఇతర వివాదాలను పరిష్కరించడం శుభ పరిణామమని పేర్కొన్నారు. కక్షిదారులు రాజీ చేసుకోవడం వల్ల ఖర్చులు తగ్గుతాయని, మానసిక ప్రశాంతత లభిస్తుందని అన్నారు. సంవత్సరాల తరబడి కోర్టుల చుట్టూ తిరిగేకన్నా కేసులను సామరస్యం పరిష్కరించుకుని రాజీ చేసుకోవడమే ఉత్తమ మార్గమని తెలిపారు. కోర్టుకు ఎటువంటి ఫీజు చెల్లించకుండా, కేసులు రాజీ చేసుకోవచ్చని సూచించారు. కోర్టులో పెండింగ్‌లో ఉన్న కేసులు పరిష్కారమైతే కోర్టుకు మొదట చెల్లించిన రుసుమును కక్షిదారులకు కోర్ట్ తిరిగి చెల్లిస్తుందన్నారు.

లోక్ అదాలత్ లో బాధితులకు న్యాయం త్వరగా లభించే అవకాశం ఉంటుందన్నారు. లోక్ అదాలత్ లో సుమారు రూ: 18,24,808 విలువైన కేసులలో రాజీ చేయడం జరిగిందని వివరించారు. అమలు దావాలు -16 చెక్ బౌన్స్ కేసులు - 03, ఐ.పి.సి కేసులు 60, మైంటెనెన్సు కేసు 1, డైవర్స్ కేస్ 1, మోటారు ఆక్సిడెంట్ కేసులు 03, విలువ రూ:11,65,000, సివిల్ దావాలు 04, విలువ రూ: 4,74,800, ఎక్సైజ్ కేసులు - 28, విలువ రూ: 1,85,108, ప్రిలిటిగేషన్ కేసులు -1, ప్రిలిటిగేషన్ కేసులో ఆస్తి వివాదంలో కూతురు తల్లిపై వేసిన కేసులో కుమార్తెకు ఆరు ఎకరముల భూమిని తల్లి ద్వారా ఇప్పించడం జరిగిందని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో అడిషనల్ జ్యుడిషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ జె.సౌమ్యా జాస్పిన్, అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ కె. చంద్ర కుమార్, బార్ ప్రెసిడెంట్ ఎన్. శ్రీనివాస రావు లోక్ అదాలత్ సభ్యులు, అధిక సంఖ్యలో కాక్షిదారులు పాల్గొన్నారు.

## ప్రజలకు విద్య, వైద్యం సంపూర్ణంగా అందాలి.

అరకు ఎమ్మెల్యే మత్యలింగం.



**అరకులో పెన్ పవర్ 5:** అరకులోయ అసెంబ్లీ నియోజకవర్గం విజన్ యాక్షన్ ప్లాన్ ప్రత్యేక సమావేశంలో హాజరైన చైర్మన్ అరకు ఎమ్మెల్యే రేగం మత్యలింగం ముఖ్య అతిథిగా హాజరయ్యారు. గిరిజన ప్రాంతంలో గిరిజన ప్రజలకు విద్యా, వైద్యం సంపూర్ణంగా అందేలా కృషి చేయాలని వాటిపై ప్రత్యేక ప్రణాళికలు తయారు చేయాలని ఆదేశించారు. గిరిజన ప్రాంతంలో రోడ్డు, మంచినీరు వంటి మౌలిక సదుపాయాలు కల్పన కోరకు విజన్ యాక్షన్ ప్లాన్ లో ప్రత్యేక ప్రణాళికలు సిద్ధం చెయ్యాలని పేర్కొన్నారు. గిరిజన చట్టాలు, హక్కులు పటిష్ఠంగా అమల జరిగేలా కృషీ చేయాలని అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో విజన్ యాక్షన్ ప్లాన్ స్పెషల్ అధికారి అల్లూరి జిల్లా స్పెషల్ డిప్యూటీ కలెక్టర్. విజయనగరం జోనల్ ఆర్టీసీ చైర్మన్. సియ్యారి ధోన్ను. మండలాల ఎంపీడీఓలు, తహసీల్దారులు, విజన్ ఆక్షన్ ప్లాన్ వైస్ చైర్మన్లు, ఎగ్జిక్యూటివ్ మెంబర్లు, మెంబర్లు తదితరులు పాల్గొన్నారు.

## సుంకరమెట్టలో సుపరిపాలనలో తొలి అడుగు

- అరకులోయ టిడిపి ఇంచార్జ్ దొన్నుదొర.



**అరకులోయ పెన్ పవర్ 5:** మండలం సుంకరమెట్ట పంచాయతీలో సుపరిపాలన తొలి అడుగు ప్రభుత్వ పథకాలపై అవగాహన నిర్వహిస్తున్నామని. అరకులోయ నియోజకవర్గం టిడిపి ఇన్చార్జ్ ఏపీఎస్ఆర్టీసీ విజయనగరం జోన్ చైర్మన్ దొన్నుదొర శనివారం ఒక పత్రిక ప్రకటనలు పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలో వచ్చి ఏడాది పూర్తయిన సందర్భంగా శనివారం సుపరిపాలనలో తొలి అడుగు అరకు మండలం సుంకరమెట్ట పంచాయతీ సుంకర మెట్ట, పెద్ద గంగుడి గ్రామంలో నిర్వహించారు. సియ్యారి దొన్ను దొర నియోజకవర్గ పరిశీలకులు కరణం శివరామకృష్ణ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ప్రతి ఇంటికి చేకూరిన మేలును వివరించారు... ప్రజలు ఇంకా ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. భవిష్యత్తులో ప్రభుత్వం తీసుకురాబోతుందన్న పథకాలను అభివృద్ధి పై అవగాహన కల్పించారు. దీనిలో భాగంగా పెద్ద గంగుడి గ్రామంలో ట్రైబల్ వెల్ఫేర్ ప్రాథమిక పాఠశాలను పరిశీలించారు. పాఠశాల పూర్తిస్థాయిలో శిథిలావస్థకు చేరుకున్న విషయాన్ని అక్కడ ఉపాధ్యాయులు దొన్నుదొరకు తెలియజేశారు. ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పాఠశాల నూతన భవన నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని కోరారు. సానుకూలంగా స్పందించిన భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేసేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బోరీ బోరీ లక్ష్మి. పెదలబుడు వైస్ సూపర్ సర్పంచ్ పాడి చందు, సుంకరమెట్ట గ్రామ కమిటీ అధ్యక్షుడు కొర్ర సంజీవరావు, భూత్ ఇన్చార్జి పెట్టెలి రాజ్ కుమార్. మాడగాడ పంచాయతీ ఉప అధ్యక్షుడు మజ్జి అప్పలస్వామి, కిలో సిద్దు, వంతల వెంకట్రావు, క్లస్టర్ ఇన్చార్జి బూత్ ఇన్చార్జులు మరియు టిడిపి నాయకులు బిజెపి నాయకులు జనసేన నాయకులు, కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## కించాయిపుట్టులో "సుపరిపాలనలో తొలి అడుగు"

ముంచంగిపుట్టు మండల టిడిపి అధ్యక్షురాలు కే సన్యాసమ్మ.

**ముంచంగిపుట్టు, పెన్ పవర్, జూలై 05:** మండలంలో గల కించాయిపుట్టు పంచాయితీ గ్రామాలలో సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమం నిర్వహించమని మండల టీడీపి అధ్యక్షురాలు కిల్లో సన్యాసమ్మ అన్నారు. ఈ సందర్భంగా శనివారం ఆమె మాట్లాడుతూ.. ఏపీఎస్ఆర్టీసీ విజయనగరం జోన్ చైర్మన్ సీవెరీ దొన్నుదొర ఆదేశాల మేరకు మండలంలో గల కించాయిపుట్టు పంచాయతీలో ఇంటింకి తిరిగి "సుపరిపాలన తొలి అడుగు" కార్యక్రమం నిర్వహించామని, ఇంటింటికి "సుపరిపాలనలో తొలి అడుగు" కరపత్రం పంచుతూ, ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరించామన్నారు. ఈ కార్యక్రమంలో టీడిపి ప్రధాన కార్యదర్శి సామల బాబుజీరావు, క్లస్టర్ ఇంచార్జ్ కొచ్చో కామరాజు, తెలుగు రైతు అధ్యక్షులు కిముడు ఉర్డోబ్, ఎల్ సిద్దేశ్వర రావు, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## సార్వత్రిక సమ్మెలో అన్ని వర్గాల ప్రజలు పాల్గొని జయప్రదం చెయ్యాలి..



**కురుపాం, పెన్ పవర్, జులై -05,** జూలై 9న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెకు అన్ని వర్గాల ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి కొల్లి గంగునాయుడు పిలుపునిచ్చారు.

శనివారం మండల కేంద్రంలో గల రావాడ కాంప్లెక్స్ వద్ద సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం. తిరుపతిరావు తో కలిసి పత్రిక విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్రం వచ్చే నుండి కార్మికులు సాధించుకున్న 42 చట్టాలను కేంద్ర ప్రభుత్వం రద్దుచేసి నాలుగు లేబర్ కోడులుగా ఏర్పాటు చేసి పనిగంటలను 8 నుంచి 12 వరకు పెంచి కార్మికుల హక్కులను కాలరాస్తు కార్మికులకు పనికి తగ్గ వేతనాలు ఇవ్వకుండా ఇబ్బందులకు గురిచేస్తున్నాదని ఈ లేబర్ కోట్లు వల్ల కార్మికులు వారి హక్కుల కోసం కనీసం సమ్మె, ధర్నా, సంఘాలు పెట్టుకునే హక్కు కూడా కోల్పోతున్నారని అంతేకాకుండా ఉపాధి హామీ చట్టాన్ని,1/70 చట్టాన్ని పూర్తిగా నీరుగారుస్తూ గిరిజన ప్రాంతంలో అటవీ హక్కులు చట్టాన్ని కూడా తుంగలో తొక్కి కార్పొరేటర్లకు అటవీని ధారథత్తం చేయడానికి చూస్తుంటే రాష్ట్ర ప్రభుత్వం నిమ్మక నీరు ఎత్తినట్లు వ్యవహరిస్తూ కేంద్ర ప్రభుత్వానికి మద్దతు ఇవ్వడంలో ముందుగా ఉందని,వ్యవసాయ చట్టాలు ను తీసుకు వచ్చి వ్యవసాయాన్ని, రైతులు ను కార్పొరేట్ లు కు ఎప్పచెప్పడానికి చూస్తున్నారని

కావున కార్మికుల హక్కుల, రైతు వ్యవసాయ కార్మిక ల, గిరిజన ల హక్కులు సాధన కోసం

జూలై 9న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెకు సిపిఎం పార్టీ మన్యం జిల్లా కమిటీ

సంపూర్ణ మద్దతు ఇస్తుందని అలాగే కార్మికులు, కర్షకులు అన్ని రకాల వర్గాల ప్రజలు ఈ సమ్మెలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

## స్వర్ణాంధ్ర సాధనకు సంకల్పంతో కలిసి నడుద్దాం.





- పేదరికాన్ని జయించేందుకు పి-4 ఫౌండేషన్ చక్కని వేదికగా నిలుస్తుంది.
- స్వర్ణాంధ్ర ఏ 2047, జిల్లా, నియోజవర్గ ప్రణాళికలపై ప్రజా ప్రతినిధులతో జరిగిన సమీక్షలో కలెక్టర్

**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్, విశాఖపట్టణం, జూలై 05 :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న పీ4 విధానం అమలులో, ఆచరణలో అందరూ కలిసి రావాలని, సంపూర్ణ సహకారం అందించటం ద్వారా స్వర్ణాంధ్ర సాధనలో భాగస్వామ్యం కావాలని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ విజ్ఞప్తి చేశారు. సమాజంలో దిగువ స్థాయిలో ఉన్న 20 శాతం ప్రజలను ఆర్థిక బలోపేతం చేసి చేసి పేదరికం లేని సమాజాన్ని స్థాపిద్దామని పిలుపునిచ్చారు. స్వర్ణాంధ్ర ఏ 2047, జిల్లా, నియోజవర్గ స్థాయి ప్రణాళికలపై శనివారం సాయంత్రం కలెక్టరేట్ మీటింగు హాలులో కలెక్టర్ అధ్యక్షతన సమీక్షా సమావేశం జరిగింది. దీనిలో జిల్లాకు చెందిన ప్రజా ప్రతిని ధులు ఎంపీ శ్రీభరత్, ఎమ్మెల్యేలు పల్లా శ్రీనివాస రావు, నుంచి వెలగపూడి రామకృష్ణబాబు, విష్ణుకుమార్ రాజు, పంచకర్ల రమేశ్ బాబు, వంశీకృష్ణ శ్రీనివాస్, వీఎంఆర్డీఏ ఛైర్మన్ ప్రణవ్ గోపాల్, డీసీసీబీ ఛైర్మన్ కోన తాతారావులు భాగస్వామ్యమయ్యారు. కలెక్టర్ మాట్లాడుతూ స్వర్ణాంధ్ర ఏ 2047 విజన్లో భాగం గా పీ-4 విధానం అమలవుతుందని, అభివృద్ధి చెందిన రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ ను తీర్చిదిద్దేలా కార్యాచ రణ ఉందని తెలిపారు. సమాజంలో దిగువ స్థాయిలో ఉన్న 20 శాతం మంది ప్రజలను పైకి తీసుకొచ్చేందుకు ఉన్నత స్థాయిలో ఉన్న ప్రజలు ముందుకు రావాల్సి ఉందని, అలా చేసినట్లయితే ఆర్థిక అసమానతలు తొలగిపో తాయి, స్వర్ణాంధ్ర సాకారం అవుతుందని పేర్కొ న్నారు. కార్యక్రమ పర్యవేక్షణకు ఇన్ఛార్జి మంత్రి అధ్యక్షతన జిల్లా స్థాయిలో కమిటీ ఉంటుందని అందులో ఆయన ఛైర్మన్ గా, ఎంపీ వైస్ ఛైర్మన్ గా కొనసాగుతారని, జిల్లా కలెక్టర్ మెంబర్ సెక్రటరీగా, సీపీవో మెంబర్ కన్వీనర్ గా, ఎమ్మెల్సీ,ఎమ్మెల్యేలు, ఇతర ప్రజా ప్రతినిధులు సభ్యులుగా ఉంటారని వివరించారు. పంచా యతీ, పరిశ్రమలు, స్వచ్ఛంద సంస్థల నుంచి కూడా ప్రతినిధులు ఉంటారని పేర్కొన్నారు. అలాగే నియోజకవర్గ స్థాయి కమిటీలో స్థానిక ఎమ్మెల్యే ఛైర్మన్ గా, స్పెషల్ ఆఫీసర్ మెంబర్ సెక్రటరీగా, ఎంపీడీవోలు, జోనల్ కమిషనర్లు, వివిధ విభాగాల అధికారులు సభ్యులుగా ఉంటారని వెల్లడించారు. పీ-4 విధానం అమల్లో భాగంగా జిల్లాలో ఇప్పటి వరకు 73 వేల బంగారు కటుంబాలను గుర్తించామని, వారిని మార్గద ర్శకులకు అనుసంధానం చేస్తామని కలెక్టర్ పేర్కొన్నారు. మార్గదర్శి - బంగారు కటుంబం పీ-4 ఫౌండేషన్ విధివిధానాల్లో భాగంగా జిల్లా లో ప్రత్యేక కార్యాచరణ రూపొందించి ముందు కు సాగనున్నామని, దీనిలో ప్రజా ప్రతినిధులు, అధికారులు కలిసి పని చేయాల్సి ఉందని పేర్కొ న్నారు. ఆర్థిక సమ్మిళిత విధానాలను అవలంబి స్తూ, సామాజిక అభివృద్ధి సాధించాలని, దానికి గాను అన్ని వర్గాల ప్రజలకు ప్రతి ఒక్కరూ మార్గ దర్శకులగా నిలవాలని ప్రజా ప్రతినిధులను విజ్ఞ ప్తి చేశారు. ప్రాథమిక, ద్వితీయ, తృతీయ రంగాల్లో పురోగాతి సాధించేలా, ఉత్తమ ఫలితాలు వ చ్చేలా ఒకరికొకరు సహకారం అందించుకోవా లని, పీ-4 ద్వారా పేదరికాన్ని జయించాలని కలెక్టర్ పేర్కొన్నారు. ముందుగా ప్రభుత్వయంత్రాంగం నుంచి చేయాల్సింది. చేయాలిస్వర్ణాంధ్ర సాధనలో భాగంగా పేద ప్రజలకు ముందుగా ప్రభుత్వ యంత్రాంగం నుంచి అందాల్సిన సా యాన్ని అందించాలి. తర్వాత మిగిలిన వర్గాల నుంచి సాయం తీసుకోవాలని ప్రజా ప్రతినిధులు సూచించారు. గతంలో చేసిన సర్వేలో వివరాలు సరిగ్గా లేవని, పీ-4 విధానం పటిష్టంగా అమల య్యేలా మరొక్క సారి సర్వే చేయాలని, పక్కా వివరాలను సేకరించాల్సి ఉందని అభిప్రాయప డ్డారు. స్వచ్ఛంద సంస్థలు, పారిశ్రామికవేత్తలు, సమాజంలో ఆర్థికంగా స్థిరపడిన వారి నుంచి సహాయం తీసుకొని పీ-4 విధానాన్ని పక్కాగా అమలు చేద్దామని, స్వర్ణాంధ్ర కలల సాకారాన్ని నిజం చేద్దామని ప్రజా ప్రతినిధులంతా పేర్కొ న్నారు. అనంతరం అధికారులు, సామాజిక వేత్తల నుంచి సలహాలు, అభిప్రాయాలు సేక రించారు. భవిష్యత్తులో మరొక్క సారి సమా వేశమై పూర్తి స్థాయి కార్యాచరణ, ఆచరణపై మరింతగా ముందుకు వెళ్దామని పేర్కొన్నారు. వివిధ విభాగాల జిల్లా స్థాయి అధికారులు, పారిశ్రామికవేత్తలు, సీఐఐ ప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు తదిరులు సమావేశంలో పాల్గొన్నారు.

## కేజీహెచ్ ఏవోగా జి. సత్యనారాయణ బాధ్యతలు స్వీకరణ



**విశాఖ దక్షిణం, పెన్ పవర్, జులై 05 :** కింగ్ జార్జ్ ఆసుపత్రి పరిపాలన విభాగ అధికా రి(ఏవో)గా జి.సత్యనారాయణ నియమితుల య్యారు. ఈ మేరకు శనివారం ఆయన బాధ్య తలు స్వీకరించారు. ప్రస్తుతం ఇక్కడ పనిచేస్తు న్న ఏవో మంగరాజు సాధారణ బదిలీల్లో భాగం గా శ్రీకాకుళం రిమ్స్ కు వెళ్లారు. ప్రస్తుతం కేజీహె చ్ మేనేజర్ గా విధులు నిర్వహిస్తున్న సత్యనారాయణకు తాజాగా జరిగిన పదోన్నత లభించ డంతో కేజీహెచ్ లోనే అవకాశం లభించింది. ఈ సందర్భంగా ఏవో గా బాధ్యతలు స్వీకరించిన సత్యనారాయణ కేజీహెచ్ సూపర్డెంట్ డాక్టర్ ఐ. వాణి, అడ్మినిస్ట్రేటర్ బి.వి రమణ లను మర్యా దపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కార్యా లయ ఉద్యోగులు, సిబ్బంది తదితరలు ప్రత్యే కంగా కలిసి ఏవో సత్యనారాయణకు అభినం దనలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో కేజిహెచ్ అసిస్టెంట్ డైరెక్టర్ బిఎస్ సుమతి, అకౌంటెంట్ శ్రీనివాసచారి, చీఫ్ డైటీషియన్ రమణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ జగన్నాథుని మారు రథయాత్ర..





**కురుపాం / జియ్యమ్మవలస, పెన్ పవర్, జులై -5:**
పార్వతీపురం మన్యం జిల్లా జి ఎం వలస మండలం చినమేరంగి గ్రామంలో శ్రీ జగన్నాథ స్వామి మారు రథయాత్ర మహోత్సవం శనివారం నాడు అత్యంత వైభవపేతంగా జరిగింది ఆలయ వంశపారంపర్య ధర్మకర్తలు శత్రుచర్ల వంశీయులు మొదటి పూజ చేయడం ఆనవాయితీ మాజీ మంత్రి తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు శత్రుచర్ల విజయరామరాజు శ్రీ జగన్నాథుని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు బలరామస్వామి సుభద్ర జగన్నాథ స్వామి విగ్రహాలను మేళతాళాలతో ఊరేగింపుగా రథం పైకి తీసుకువచ్చారు ఈ యాత్ర మహోత్సవంలో వందలాది మంది భక్తులు పాల్గొన్నారు వర్షాలు సక్రమంగా కురవాలని పంటలు పండాలని ఈ ప్రాంత రైతులు ముఖ్యంగా శ్రీ జగన్నాథ స్వామిని వేడుకోవడం ఆనవాయితీగా వస్తుంది రైతులకు శ్రీ జగన్నాథ స్వామిపై పూర్తి నమ్మకం గుండిచ మండపం నుండి రథంపై విగ్రహాలను ఊరేగింపుగా శ్రీ జగన్నాథ స్వామి దేవాలయానికి తీసుకువచ్చారు అనంతరం శ్రీ జగన్నాథ స్వామి లక్ష్మీదేవిల మధ్య సంవాదం పురాణ కాలక్షేపం జరిగింది.

# తిరువూరు పంచాయతీ తెగేదెన్నడు ..!

**హైదరాబాద్ పెన్ పవర్:** ఉమ్మడి కృష్ణా జిల్లాలోని ఎస్సీ నియోజకవర్గం తిరువూరు మరోసారి వార్తల్లోకి వచ్చింది. ఈసారి జనసేన నాయకుడు.. రోడ్డెక్కారు. స్థానికంగా విజయం దక్కించుకున్న టీడీపీ నాయకుడు, ఎమ్మెల్యే కొలిక పూడి శ్రీనివాసరావుపై తీవ్రస్థాయిలో ఆరోపణలు చేయడంతోపాటు.. ఆయన వల్ల కూటమి దెబ్బతింటోందని కూడా విమర్శలు గుప్పించారు. దీంతో ఈ వ్యవహారంపై టీడీపీ కూడా అలెర్ట్ అయింది. ఇప్పటికే రెండు నుంచి మూడు సార్లు కొలిక పూడికి క్లాసు తీసుకున్నామని.. అయినా.. ఆయనలో మార్పు రావడం లేదని సీనియర్ నాయకుడు ఒకరు వ్యాఖ్యానించారు.

**అసలేం జరిగింది ?**

తిరువూరు నియోజకవర్గంలో జనసేన ఇంచార్జ్‌గా ఉన్న మనుబోలు శ్రీనివాసరావు.. తాజాగా కొలికపూడిపై ధ్వజమెత్తారు. కూటమి ధర్మానికి విరుద్ధంగా ఆయన వ్యవహరిస్తున్నారని చెప్పారు. జనసేన కార్యకర్తలు, నాయకులను బెదిరింపులకు గురి చేస్తున్నారన్నది మనుబోలు వాదన. అదేసమయంలో పార్టీ తరఫున కార్యక్రమాలు నిర్వహించేందుకు కూడా అనుమతులు రాకుండా చేస్తున్నారని చెబుతున్నారు. దీనిపై పెద్ద ఎత్తున మనుబోలు విమర్శలు గుప్పించారు. అయితే.. వాస్తవానికి క్షేత్రస్థాయిలో కలిసి ఉండాలని అటు జనసేన, ఇటు టీడీపీ నాయకులు కూడా చెబు తున్నారు. చిన్న చిన్న విషయాలను కలిసి సర్దుబాటు చేసుకోవాలని సూచిస్తున్నారు. కానీ.. తిరువూరులో గత నెల




రోజుల నుంచి నివురుగప్పిన నిప్పు మాదిరిగా ఇరు పార్టీల మధ్య వివాదాలు నెలకొన్నాయి. కొన్నాళ్ల కిందట మనుబోలు వర్గీయులు కొందరు.. చెరువుల్లో మట్టి తవ్వుతున్న వ్యక్తులను ఫొటోలు తీశారు. వీటిని సామాజిక మాధ్యమాల్లో పోస్టు చేశారు. అంతేకాదు... వీరంతా కూటమిలోని ఓ పార్టీకి చెందిన నాయకులేనని.. పేర్కొంటూ వైరల్ చేశారు. ఆ తర్వాత.. ఇసుక వ్యవహారంలోనూ ఫొటోలు తీసి.. ఇవన్నీ.. వారివే.. అంటూ మరో ప్రచారానికి తెరదీశారు. అయితే.. దీనిపై

ఇతమిత్తంగా వారు సమాధానం చెప్పకపోవడంతో ఎమ్మెల్యే వర్గీయులుగా ఉన్న కొందరు వారిని నిలదీశారు. ఈ వ్యవహారమే చినుకు చినుకు అన్నట్టుగా ఇప్పుడు పెద్ద దుమారం రేపే దశకు చేరింది. ఈ వ్యవహారంపై టీడీపీ రాష్ట్ర కార్యాలయానికి సమాచారం అందింది. దీంతో ఎప్పటిలానే.. సర్దుబాటు చేసుకోవాలని చెబుతారో. లేక.. ఏం జరుగుతుందో చూడాలి.

# పవన్ హెచ్చరికలు.. 2 ప్లస్సులు.. 2 మైనస్‌లు!



**హైదరాబాద్ పెన్ పవర్:** వైసీపీని హెచ్చరించడం.. ఆ పార్టీని అధికారంలోకి రాకుండా చూస్తామని చెప్పడం ద్వారా జనసేన అధినే త, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ మరోసారి యాక్టివ్ మీడియాలో చర్చకు వచ్చారు. పవన్ కల్యాణ్ అన్నం త పని చేస్తారా? అసలు.. ఎవరు అధికారంలోకి వస్తారన్నది ఆయన ఎలా నిర్ణయిస్తారు? అనే కోణంలో ఓ వర్గం చర్చిస్తుండగా.. పవన్ కల్యాణ్ ఇలాంటి వ్యాఖ్యలతో యువతను తనవైపు తిప్పుకొనే ప్రయత్నం చేస్తున్నారని.. అదేసమయంలో కూటమి కట్టుతప్పకుండా కూడా ఈ హెచ్చరికలు ఉన్నాయని మరో వర్గం చెబుతోంది. ఏతా వాతా ఎలా చూసుకున్నా.. పవన్ కల్యాణ్ చేసిన హెచ్చరికలు.. అన్ని స్థాయి వర్గాల్లోనూ.. చర్చగా అ యితే మారింది. ఈ హెచ్చరికలు.. అనంతర చర్చను గమనిస్తే.. 2 ప్లస్సులు కనిపిస్తున్నాయి. అదే సమయంలో 2 మైనస్‌లు కూడా కనిపిస్తున్నాయి. ముందు ప్లస్సుల గురించి చర్చిస్తే.. వైసీపీకి వార్నింగులు ఇవ్వడం ద్వారా.. తనదైన శైలిలో వ్యాఖ్యలు చేయడం ద్వారా యువతను ఆకర్షించే ప్రయత్నం చేస్తున్నా రన్నది ప్లస్. వాస్తవానికి పవన్ అంటే యువతలో క్రేజ్ ఉంది. దీనిని మరింత పెంచుకునే దిశగా ఆయన వ్యాఖ్యలు పనిచేస్తున్నాయి. ఇక, రెండో ప్లస్.. కూటమి 15 ఏళ్ల పాటు అధికారంలోనే ఉంటుందని చెప్పడం ద్వారా.. కూటమి పార్టీలు క్షేత్రస్థాయిలో ఎలా కలివిడిగా ఉండాలో పవన్ తేల్చేస్తున్నారు. తద్వారా.. ఏడాది కాలంలోనే కొన్ని నియోజకవర్గాల్లో ఎదురైన పరిస్థితులను ఆయన తన వ్యాఖ్యల ద్వారా సర్దుమణిగేలా చేస్తున్నారు. ఈ రెండు ప్లస్సులు అయితే.. మైనస్‌ల విషయానికి వస్తే.. బలమైన వాయిస్‌తో ప్రతిపక్షాన్ని విమర్శించడం తో తాను చేస్తున్న మంచి.. లేదా చేస్తున్న అభివృద్ధి పనుల తాలూకు చర్చ లేకుండా చేసుకుంటున్నార న్నది పరిశీలకులు చెబుతున్నమాట. ఇక, రెండో విషయానికి వస్తే.. కాపు నాయకులు.. ఇప్పుడు కాకపోతే.. మరో ఎన్నికల్లో అయినా.. తమకు సీఎం పదవి దక్కుతుందని.. తామే అధికారంలోకి వచ్చేస్థాయికి ఎదుగుతామని లెక్కలు వేసుకుంటున్నారు. కానీ.. 15 ఏళ్ల కూటమి ప్రకటనతో వారు నీరుగారుతున్నారన్నది క్షేత్రస్థాయిలో కనిపిస్తున్న వాస్తవం. గత ఎన్నికల్లో ఒకే ఒక్క కారణంగా కాపులు ఏకమయ్యారు.'మనకు అనుభవం లేదు.. కాబట్టి..' అన్న పవన్ వ్యాఖ్యలతో వారు ఆయన వెంట నడిచారు. మరి ఇప్పుడు ఐదేళ్ల తర్వాత.. కూడా అనుభవం రాకుండా ఉంటుందా? అనేది వారి మాట. సో.. పవన్ చేసిన వ్యాఖ్యలు, హెచ్చరికలు పార్టీకి, వ్యక్తిగతంగా ఆయనకు రెండు రకాలుగా ప్లస్ అయితే.. మరోరెండు రకాలుగా మైనస్ అవుతున్నాయని పరిశీలకులు చెబుతున్నారు.

# వివాహానికి ముందు వైద్య పరీక్షలు.. ఎంత వరకు కరెక్ట్?



**హైదరాబాద్ పెన్ పవర్:** వివాహానికి ముందు వైద్య పరీక్షలను తప్పనిసరి చేయాలంటూ దాఖలైన ప్రజాప్రయోజన వ్యాజ్యాన్ని మద్రాసు హైకోర్టు మదురై ధర్మాసనం ఇటీవల కొట్టివేసింది. ఈ విషయంలో చట్టాలు రూపొందించే అధికారం శాసనసభలకే ఉందని స్పష్టం చేసింది. మదురైకి చెందిన రమేష్ అనే వ్యక్తి దాఖలు చేసిన పిటిషన్‌లో, వివాహానంతరం దంపతుల మధ్య పెరుగుతున్న వివాదాలకు, తద్వారా విడాకుల సంఖ్య పెరగడానికి ఆరోగ్యపరమైన, లైంగికపరమైన లోపాలు ప్రధాన కారణాలని పేర్కొన్నారు. ఈ సమస్యల కారణంగా అనేక కుటుంబాలు మానసికంగా, భావోద్వేగంగా ఇబ్బందులు పడుతున్నాయని, కొందరు ఆత్మహత్యలకు కూడా పాల్పడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కొన్ని దేశాల్లో వివాహానికి ముందు వైద్య పరీక్షలు తప్పనిసరి అని ఉదాహరణలిస్తూ భారతదేశంలో కూడా అలాంటి విధానాన్ని ప్రవేశపెట్టి, వివాహపూర్వ వైద్య పరీక్షలను తప్పనిసరి చేస్తూ చట్టం తీసుకురావాలని ఆయన అభ్యర్థించారు. జస్టిస్ ఎస్.ఎం. సుబ్రహ్మణ్యం, జస్టిస్ శ్రీమతి సమితితో కూడిన ధర్మాసనం ఈ వ్యాజ్యంపై విచారణ చేపట్టింది. వివాహానికి ముందు వైద్య పరీక్షలను తప్పనిసరి చేయాలనే అంశం చట్టసభల అధికార పరిధిలోకి వస్తుందని, ఈ విషయంలో కోర్టులు నేరుగా ఆదేశాలు జారీ చేయలేవని న్యాయమూర్తులు తేల్చి చెప్పారు. "ఇలాంటి చట్టాలు తేవాల్సిన బాధ్యత పార్లమెంటు వద్దే ఉంది. కోర్టు అలాంటి నిర్ణయాలను తీసుకోవడం సాధ్యపడదు. ప్రభుత్వానికి ఇటువంటి అంశాల్లో నేరుగా ఆదేశాలు ఇవ్వడం కోర్టు పరిధిలోకి రాదు," అని ధర్మాసనం స్పష్టం చేసింది. ఈ వ్యాఖ్యల నేపథ్యంలో పిటిషన్‌ను కోర్టు కొట్టివేసింది. ఈ తీర్పు భారత సమాజంలో వివాహ జీవితం, వ్యక్తిగత స్వేచ్ఛ, ఆరోగ్య భద్రతల మధ్య ఉన్న సున్నితమైన సమతుల్యతపై తదుపరి చర్చలకు దారితీయనుంది. వివాహానికి ముందు వైద్య పరీక్షల అంశంపై పార్లమెంటులో చర్చించి తగిన నిర్ణయం తీసుకోవాల్సిన అవసరం ఉందని న్యాయస్థానం పరోక్షంగా సూచించింది. భవిష్యత్తులో ఈ అంశంపై శాసనసభలో ఏ విధమైన చర్చలు జరుగుతాయో వేచి చూడాలి.

# ఢిల్లీ కార్ల యజమానుల కొంప ముంచిన బీజేపీ సర్కార్



**హైదరాబాద్ పెన్ పవర్:** ప్రభుత్వానికి మించిన పవర్ ఫుల్ వ్యవస్థ మరేం ఉంటుందని అనుకుంటాం కానీ.. వారి భవిష్యత్తును డిసైడ్ చేసే ప్రజలే అత్యంత శక్తివంతులన్న విషయాన్ని తరచూ మర్చిపోతుంటారు. ఆసక్తికర విషయం ఏమంటే.. ఈ విషయాన్ని ప్రజలే కాదు.. అధికారంలో ఉన్న ప్రభుత్వాలు సైతం మర్చిపోతుంటాయి. ఆ క్రమంలో తీసుకునే కొన్ని నిర్ణయాలు.. ప్రజల్లో ఆగ్రహావేశాల్ని రగల్చి.. ప్రభుత్వానికి ముచ్చమటలు పుట్టిస్తుంటారు. అలాంటి ఉదంతమే ఒకటి ఢిల్లీ స్టేట్ లో చోటు చేసుకుంది. కాకుంటే.. ఈ మధ్యలో ఆ రాష్ట్రంలోని ఢిల్లీ మహానగర కార్ల యజమానులు కొందరికి దిమ్మ తిరిగే షాక్ తగిలింది. దీంతో.. వారు ఢిల్లీలోని బీజేపీ సర్కారు మీద అగ్గి ఫైర్ అవుతున్నారు. ఈ నెల ఒకటో తేదీ నుంచి అమల్లోకి తీసుకొస్తామన్న కొత్త వాహన పాలసీపై ఢిల్లీ బీజేపీ సర్కారు వెనక్కి తగ్గటం తెలిసిందే. ముందుగా అనుకున్న దాని ప్రకారం పదేళ్లు పైబడిన డీజిల్.. పదిహేనేళ్లు పైబడిన పెట్రోల్ వాహనాలకు పెట్రోల్ బంకుల్లో డీజిల్.. పెట్రోల్ పోసేది లేదని ప్రకటించటం తెలిసిందే. దీంతో.. సర్కారు నిర్ణయంతో తమ కార్లను అమ్మటం మొదలు పెట్టారు. ప్రభుత్వం పక్కాగా తన నిర్ణయాన్ని అమలు చేస్తుందన్న ఉద్దేశంతో పెద్ద ఎత్తున కార్ల యజమానులు తమ కార్లను తక్కువ ధరకే అమ్మేసుకున్నారు. ఢిల్లీ సర్కారు నిర్ణయంతో సరిహద్దు రాష్ట్రాలకు చెందిన వారు పెద్ద ఎత్తున కార్లను అతి తక్కువ ధరకు కొనుగోలు చేశారు. అయితే.. బీజేపీ సర్కారు తీరుపై ప్రజల్లో పెద్ద ఎత్తున వ్యతిరేకత వచ్చింది. తమ ఆగ్రహానికి సోషల్ మీడియాను వేదికగా చేసుకున్నారు. దీంతో. బీజేపీ సర్కారు తన నిర్ణయాన్ని వెనక్కి తీసుకుంది. జులై ఒకటి నుంచి పక్కాగా అమలు చేస్తామన్న నిబంధనకు తాత్కాలికంగా స్వస్తి పలికింది. దీంతో.. కార్ల యజమానులు మండిపడుతున్నారు. ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంపై తొందరపాటుతో వాహనాల్ని అమ్మేసుకున్న వారంతా లబోదిబో అంటున్నారు. ఢిల్లీకి చెందిన నితిన్ గోయల్ అనే వ్యక్తి తన రూ.65 లక్షల జాగ్వార్ ల్యాండ్ రోవర్ ను కేవలం రూ.8 లక్షలమే అమ్మేశారు. ఇదే విధంగా మరో యజమాని రూ.55 లక్షల లగ్జరీ కారును నామమాత్రపు ధరకు అమ్మేశారు. బాధ్యతతో.. ముందు జాగ్రత్తతో కార్లను అమ్మేసినోళ్లందరికి భారీగా నష్టపోయారు. వీరంతా ఢిల్లీలోని బీజేపీ రాష్ట్ర సర్కారుపై కారాలు.. మిరియాలు నూరుతున్నారు.

# టీ-కాంగ్రెస్‌లో 'తాంబూలాలిచ్చేశారు'!

**హైదరాబాద్ పెన్ పవర్:** తెలంగాణ కాంగ్రెస్‌లో మరో వివాదానికి అగ్రనేతలు తాంబూలాలిచ్చేశారు. ఇక, తన్నుకోవడమే అన్నట్టుగా క్షేత్రస్థాయిలో సీనియర్లు, జూనియర్ల మధ్య రాజకీయాలు నడుస్తున్నాయి. వాస్తవానికి ఏఐసీసీ అధ్యక్షుడు ఖర్గే సహా ఉన్నత స్థాయి నాయకులు.. నామినేటెడ్ పదవుల విషయంలో ఒక విధానం రూపొందించి తమ కు ఆనందం కలిగిస్తారని..స్థానిక నేతలు ఆశలు పెట్టుకున్నారు. ఎందుకంటే.. ఈ బాధ్యతను అప్పగించి నా.. ఇప్పటి వరకు మంత్రులు ఎలాంటి నిర్ణయాలు తీసుకోలేదు.

దీంతో కనీసం ఇప్పటికైనా.. పెద్దలు జోక్యం చేసుకుని ఒక విధానం ప్రకటిస్తారని నాయకులు భావించారు. కానీ, నామినేటెడ్ పదవుల భర్తీకి గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంతోపాటు.. ఇప్పటి వరకు ఎందుకు నియామకాలు జరగలేదని కూడా.. ఖర్గే, వేణుగోపాల్ సహా ఇతర నాయకులు ప్రశ్నించారు. దీంతో వెంటనే నామినేటెడ్ పదవులను భర్తీ చేయాలని సూచించారు. ఈ క్రమంలో పదవుల పందేరానికి సోమవారం నుంచి క్రతువు ప్రారంభం కానుంది. అయితే.. ఇదే ఇప్పుడు మరోచిక్కు తీసుకువచ్చింది. ఇప్పటి వరకు.. సీనియర్లు.. జూనియర్లు.. అనే క్రమంలో కొందరిని ఎంపిక చేసేవారు. కానీ.. ఖర్గే మాత్రం అందరూ సమానులేనని.. ఎవరు బాగా పనిచేస్తే వారికి పదవులు ఇవ్వడం తప్పుకాదన్నారు. ఇది.. సీనియర్లకు సుతరామూ నచ్చడం లేదు. పైగా గత ఎన్నికల్లోనూ.. తమకు అన్యాయం జరిగిందని భావిస్తున్న వారు కూడా ఉన్నారు. ఈ క్రమంలో సీనియర్ల నుంచి నామినెటెడ్ పదవుల కోసం పోటీ



ఎక్కువగా కనిపిస్తోంది. ప్రస్తుతం దేవాలయాలు, మార్కెట్ యార్డు చైర్మన్ పదవుల కోసం నాయకులు ఎదురు చూస్తున్నారు. నిన్న మొన్నటి వరకు కూడా మంత్రులు ఈ పదవులకు ఎవరినీ ఎంపిక చేయలేదు. దీనికి కారణం.. సీనియర్, జూనియర్ రచ్చే. అయితే.. ఇప్పుడు ఖర్గే అందరూ సమానులేనని చెప్పినా.. సీనియర్ల నుంచి తీవ్ర పోటీ నెలకొంది.

అలాగని జూనియర్లను పక్కన పెడితే.. మరో ప్రమాదం ఉందని అంచనా వేస్తున్నారు. మరి ఏం చేస్తారో చూడాలి. వరంగల్, ఖమ్మం, ఆదిలాబాద్, ఖాజీ పేట వంటి మార్కెట్ యార్డు పోస్టులకు భారీ డిమాండ్ ఉండడం గమనార్హం.

# సూరత్ మున్సిపాలిటీ రూల్ ను తెలుగు రాష్ట్రాల్లో అమలు చేస్తే సరి

**హైదరాబాద్ పెన్ పవర్:** మారుతున్న కాలానికి తగినట్లుగా జీవనశైలిలోనూ మార్పులు వస్తాయి. ఇలాంటి వేళ కొత్త సమస్యలు తెర మీదకు వస్తాయి. పాత చింతకాయ పచ్చడి మాదిరి కాకుండా.. పరిస్థితులకు తగినట్లుగా నిబంధనల్లో మార్పులు చేసుకుంటూ పోతే సరి. తాజాగా అలాంటి పనే చేసింది సూరత్ మున్సిపాల్టీ. కుక్కల్ని పెంచుకోవటం ఇటీవల కాలంలో బాగా పెరిగిపోయింది. శునకాల్ని ప్రేమించేటోళ్లు ఎంతమంది ఉంటారో..వాటిని ద్వేషించేవారు అంతే స్థాయిలో ఉంటారు. పెంపుడు కుక్కలకు సంబంధించి గ్రామాలు.. పట్టణాల్లో పెద్ద సమస్య కాకున్నా నగరాల్లో మాత్రం కచ్చితంగా



సమస్యే. ఎందుకంటే.. మూగ జీవాల్ని పెంచుకోవటం తప్పేమిటని ప్రశ్నిస్తారు. తమ మాదిరే వాటి విషయంలో అందరూ సానుకూలంగా ఉండాలని కోరుకుంటూ ఉంటారు. అయితే.. వాటి పొడ గిట్టని వారితో పంచాయితీనే. ఇలాంటి వేళ.. పెంపుడు కుక్కలపై సూరత్ మున్సిపాల్టీ కొత్త నిబంధనను తీసుకొచ్చింది. ఇంట్లో కుక్కల్ని పెంచుకోవాలంటే కనీసం పది మంది పొరుగు వారి నుంచి ఎన్ వోసీ తీసుకొని సమర్పించాలన్న కొత్త నిబంధనను తీసుకొచ్చింది. అదే హైరైజ్ అపార్ట్ మెంట్ లలో కుక్కల్ని పెంచుకోవాలంటే ఆ హైరేజ్ భవన వెల్ఫేర్ అసోసియేషన్ ఛైర్మన్ (ప్రెసిడెంట్) లేదంటే కార్యదర్శి అనుమతిని తప్పనిసరి చేస్తూ ఒక కొత్త ఉత్తర్వును జారీ చేసింది. ఈ ఏడాది మేలో కుక్క దాడిలో ఒక చిన్నారి మరణించిన నేపథ్యంలో ఈ నిబంధనను తీసుకొచ్చినట్లుగా సూరత్ మున్సిపల్ అధికారుల చెబుతున్నారు. ఈ తరహా నిబంధనను తీసుకొస్తే.. కుక్కల ఓనర్లు.. మిగిలిన వారికి మధ్య అనవసర పంచాయితీలకు చెక్ పెట్టినట్లు అవుతుంది.

# శుభం.. బాలినేని అదృష్టం పండింది ..!



ఔను.. ఒంగోలు రాజకీయ నాయకుల్లో ఇదే చర్చ సాగుతోంది. ఏ ఇద్దరు కలుసుకున్నా.. బాలినేని అదృ ష్టం పండిందనే చెబుతున్నారు. ప్రస్తుతం జనసేనలో ఉన్న బాలినేని శ్రీనివాసరెడ్డికి.. ఆ పార్టీ అధినేత అభయం ప్రసాదించారని అంటున్నారు. త్వరలోనే ఆయనకు కీలకమైన శు భవార్త అందుతుందని చెబుతున్నారు. దీనిపైనే ఇప్పుడు రాజకీయ వర్గాల్లో చర్చ సాగుతుండడం గమనార్హం గత ఎన్నికల తర్వాత వైసీపీ నుంచి బయటకు వచ్చిన బాలినేని జనసేనలో చేరారు.నేరుగా ఆయన జనసేన నాయకులు నాగబాబు, పార్టీ చీఫ్ పవన్‌ను కలిసి.. ఆ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సమయంలో ఆయన ఎమ్మెల్సీసీటు కావాలని కోరారన్న ప్రచారం జరిగింది. అయితే.. ఇప్పటి వరకు నెరవేరలేదు. సుమారు 8 మాసాలుగా బాలినేని ఎదురు చూస్తున్నారు. కానీ.. దీనిపై క్లారిటీ రాలేదు. తాజాగా ప్రకాశం జిల్లా పర్యటనకు వచ్చిన పవన్ కల్యాణ్.. చివరి నిముషంలో బాలినేనిని ఆకాశానికి ఎత్తేశారు. ఆయనను తనకు అత్యంత ఆప్తుడిగా పేర్కొన్నారు.చాలా నిఖార్సయిన రాజకీయ నాయకుడిగా కూడా పవన్ ప్రశంసించారు. వైసీపీ అధికారంలో ఉన్నప్పుడు కూడా తనకు ఎంతో సాయం చేశారని.. బాలినేని గురించి పవన్ చెప్పడం గమనార్హం. అనంతరం.. ఇరువురు నాయకులు రెండు నిమిషాల పాటు.. ప్రత్యేకంగా చర్చించుకున్నారు. ఈ చర్చల తర్వాతే.. బాలినేని అదృష్టం పండిందన్న వాదన బయటకు వచ్చింది. అంటే.. దీనిని బట్టి.. త్వరలోనే బాలినేనికి ఎమ్మెల్సీ చాన్స్ దక్కే అవకాశం ఉంటుందన్న చర్చ జరుగుతోంది. అయితే.. దీనిపై అధికారికంగా ఎలాంటి ప్రకటనా రాలేదు.ఇదిలావుంటే.. స్థానికంగా బాలినేనిని వ్యతిరేకిస్తున్న జనసేన నాయకుడు కాశీనాథ్ సహా కొందరికి పవన్ కల్యాణ్.. పరోక్షంగానే బాలినేని వాల్యూ తెలిసేలా కామెంట్లు చేశారు. బాలినేని చాలా ముఖ్యనాయకుడని.. ఆయనతో తనకు ఎంతో పరిచయం ఉందని వ్యాఖ్యానించారు. తద్వారా.. ఇప్పటి వరకు బాలినేని విమర్శిస్తూ వచ్చిన నాయకులను పవన్ కంట్రోల్ చేసినట్టు అయింది. దీంతో ఇప్పటి వరకు పార్టీ మారినా.. పెద్దగా దూకుడు లేని బాలినేని ఇక నుంచి యాక్టివ్ అయ్యే అవకాశం ఉందని తెలుస్తోంది. ఏదేమైనా.. పవన్ ప్రకాశం పర్యటన.. బాలినేనిని ఖుషీ చేసిందన్నది వాస్తవం.

# 3 ఇన్నింగ్స్ లు.. 300 పరుగులు.. ఆ పేస్ బౌలర్ పై దారుణ ట్రోలింగ్



ఇంగ్లండ్ తో జరుగుతున్న టెస్టు సిరీస్ లో టీమ్ ఇండియా తరఫున యువ ఓపెనర్ యశస్వి జైశ్వాల్, కెప్టెన్ శుబ్ మన్ గిల్, సీనియర్ బ్యాట్స్ మన్ కేఎల్ రాహుల్ సెంచరీలతో దుమ్మురేపుతున్నారు. వీరితో పాటు మరో ఆటగాడు కూడా 'సెంచరీలు' చేస్తున్నాడు.. కానీ, అది బ్యాట్ తో కాదు.. బంతితో.. మంచి పేస్ తో పాటు ఎత్తు ఉన్న అతడు ఇంగ్లండ్ పిచ్ లపై బౌన్స్ రాబట్టి వికెట్లు తీస్తాడని తుది జట్టులోకి తీసుకుంటే తీవ్రంగా నిరాశపరుస్తున్నాడు. వికెట్లు తీయడం అటుంచి.. టి20ల స్థాయిలో పరుగులు ఇచ్చేస్తున్నాడు. అతడు బంతి అందుకుంటే ప్రత్యర్థి బ్యాట్స్ మెన్ కు పండుగే అన్నట్లు ఉంది పరిస్థితి. ఇటీవలి ఐపీఎల్ లో ప్రసిద్ధ్ క్రిష్ణ టాప్ వికెట్ టేకర్. మొత్తం 25 వికెట్లతో పర్పుల్ క్యాప్ గెలుచుకున్నాడు. ఆ ప్రదర్శనతోనే అతడిని ఇంగ్లండ్ తీసుకెళ్తే దారుణంగా విఫలం అవుతున్నాడు. తొలి టెస్టులో ఏకంగా రెండు ఇన్నింగ్స్ లో కలిపి 220 పరుగులు ఇచ్చేశాడు. ఐదు వికెట్లు తీశాడన్న మాటే కానీ.. ఇంగ్లండ్ చేసిన మొత్తం 838 పరుగుల్లో 25 శాతం ప్రసిద్ధ్ వే అయితే ఎలా?ఇక రెండో టెస్టులోనూ ప్రసిద్ధ్ పూర్తిగా గాడి తప్పాడు. పిచ్ నుంచి సహకారం లేదనే సంగతి వాస్తవమే. కానీ, పరుగులు ఇవ్వకుండా బ్యాట్స్ మెన్ ను కట్టడి చేయడమూ ముఖ్యమే కదా..? ఈ టెస్టులో ఏకంగా 13 ఓవర్లలో 72 పరుగులు ఇచ్చాడు. ఒక్క వికెట్ కూడా తీయలేదు. షార్ట్ పిచ్ బంతుల వ్యూహం పనిచేయకపోవడంతో ప్రసిద్ధ్ ను ఇంగ్లండ్ వికెట్ కీపర్ బ్యాటర్ జేమీ స్మిత్ ఉతికి ఆరేశాడు. అసలు స్మిత్ సెంచరీకి ప్రసిద్ధ్ బౌలింగే కారణమని సోషల్ మీడియాలో ట్రోలింగ్ నడుస్తోంది.ఓవైపు ఎడమచేతివాటంతో పాటు స్వింగ్ బౌలర్ అయిన అర్షదీప్ సింగ్ ను కాదని ప్రసిద్ధ్ ను ఆడిస్తున్నా.. అతడు తీవ్రంగా నిరాశపరుస్తున్నాడు. దీంతో నెటిజన్లు ఓ ఆట ఆడుకుంటున్నారు. "ప్రసిద్ధ్ కంటే.. 35 ఏళ్ల భువనేశ్వర్ మంచిగా బౌలింగ్ చేస్తున్నాడు. అతడు స్వింగ్ బౌలర్ కూడా. ఇంగ్లండ్ లో వికెట్లు తీయగలడు" అని ఒకరు... "ఇదేం సెలక్షన్? ప్రసిద్ధ్ ఓవర్ కు 6 బౌండరీలు ఇస్తున్నాడు. అర్షదీప్ డరెస్సింగ్ రూమ్ లో ఉన్నాడు. ప్రసిద్ధ్ మ్యాచ్ లు ఆడుతున్నాడు" అని మరొకరు దుమ్మెత్తిపోశారు. "విరాట్ కోహ్లి కాదు.. ప్రసిద్ధ్ క్రిష్ణ రన్ మెషిన్. భారత్ తరఫున హారిస్ రవూఫ్ (భారీగా పరుగులిచ్చే పాక్ పేసర్)" అని ఇంకొకరు ఎద్దేవా చేశారు. ప్రసిద్ధ్ కు రిటర్న్ టికెట్ బుక్ చేయండి.. బిజినెస్ క్లాస్ టికెట్ కొనిస్తా అని మరో అభిమాని ప్రపోజ్ చేశాడు.

# చిన్నమ్మ కోసం చంద్రబాబు చక్రం తిప్పుతారా ..!



రాజకీయాల్లో శాశ్వత మిత్రులు, శాశ్వత శత్రువులు ఉండరని అంటారు. అలానే.. చంద్రబాబు కుటుంబాని కి.. దగ్గుబాటి కుటుంబానికి మధ్య రాజకీయ వైరుధ్యాలు ఒకప్పుడు ఉన్నా.. ఇప్పుడు దాదాపు సమసిపోయాయన్న భావన అయితే ఉంది. ఒకప్పుడు ఆ ఇంటిపై కాకి.. ఈ ఇంటిపై వాలని విధంగా రాజకీయాలు చేసుకున్నారు. పరస్పర వైరుధ్యంగా రాజకీయాలు చేసుకున్నారు. కానీ, గత కొన్నాళు ్లగా ఈ రెండు కుటుంబాలు కలిసిపోయిన పరిస్థితి కనిపిస్తోంది.ఈ నేపథ్యంలో తాజాగా బీజేపీ జాతీయ అధ్యక్షురాలు రేసులో ఉన్నారని భావిస్తున్న రాజమండ్రి ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి విషయంలో చంద్రబాబు చక్రం తిప్పుతారా? అనే చర్చ తెరమీదికి వచ్చింది. ప్రస్తుతం ఈ విషయం కూటమి పార్టీల్లోనూ చర్చగా మారింది. బీజేపీ జాతీయ అధ్యక్షుడుగాఉన్న జేపీ నడ్డా .. ఈ నెల ఆఖరులో ఆ పదవిని వదులుకోనున్నారు. ప్రస్తుతం దేశంలోని 19 రాష్ట్రాల్లో బీజేపీ అధ్యక్షులను మారుస్తోంది. వీరి ఎంపిక పూర్తయిన దరిమిలా వెంటనే జాతీయ నాయకత్వంపై దృష్టి పెట్టనుంది.ఈ దఫా దక్షిణాది నుంచి జాతీయ అధ్యక్ష పదవికి నాయకులను ఎంపిక చేయాలని నిర్ణయించుకున్న విషయం తెలిసిందే. ఉత్తరాదిలో ఓటు బ్యాంకు తగ్గుతున్న నేపథ్యంలో బీజేపీ దక్షిణాదిపై ఎక్కువగా ఆశలు పెట్టుకుంది. పైగా.. దక్షిణాదిలోనూ ఎక్కువ మంది మిత్రులు ఉన్నారు. ఈ క్రమంలోనే దక్షిణాదికి చెందిన వారిని పార్టీ చీఫ్‌లుగా తీసుకునేందుకు ప్రయత్నాలు చేస్తోంది. ఈ క్రమంలోనే దగ్గుబాటి పురందేశ్వరి, కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్, వానతి శ్రీనివాసన్‌ల పేర్లు వినిపిస్తున్నాయి.ఈ ముగ్గురిలో ఎక్కువగా అవకాశం దగ్గుబాటికే ఉందన్న చర్చ కూడా ఉంది. దీనికి కారణం.. కూటమిలో మిత్ర పక్షంగా ఉన్న టీడీపీ అధినేత చక్రం తిప్పే అవకాశంఉందని సమాచారం. వాస్తవానికి బీజేపీ వ్యవహారమే అయినా.. చంద్రబాబు చెబితే.. కేంద్రంలోని వారు కూడా వింటారన్న వాదన ఉంది. గతంలోనూ రెండు మూడు సార్లుఇలానే జరిగిందని విశ్లేషకులు చెబుతున్నారు. ఈ నేపథ్యంలో ఇప్పుడు చిన్నమ్మకు కూడా.. చంద్రబాబు చక్రం తిప్పే అవకాశం లేకపోలేదని.. కొందరు అభిప్రాయపడుతున్నారు.

మెకు కూడా బీజేపీలో మంచి పలుకుబడి ఉండడం.. ఏపీలో కూటమి కట్టడంలోనూ.. అధికారంలోకి తీసుకురావడంలోనూ కీలకం గా వ్యవహరించిన నేపథ్యంలో బీజేపీ సంతృప్తిగానే ఉంది. సో.. ఈ పరిణామాలన్నీ కలిసి వచ్చి.. పురందేశ్వరికి పగ్గాలు అప్పగించే అవకాశం లేకపోలేదన్న వాదన బలంగా వినిపిస్తోంది. మరి ఏం జరుగుతుందో చూడాలి.

# 'అతి' కూడా మంచిది కాదేమో బాబూ.. !



ఎప్పుడూ మంచిది కాదు. అది రాజకీయాలైనా, వ్యక్తిగతమైన, కుటుంబ సంబంధాలైన అతిగా వ్యవహరించిన, అతిగా మాట్లాడిన, అతిగా విమర్శించిన.. ఎప్పటికీ అది ప్రమాదకరమైన సంకేతాలనే ఇస్తుంది. అతిగా విమర్శించి, అతిగా తిట్టిపోసిన నాయకులు తర్వాత కాలంలో రాజకీయంగా పుంజుకున్నారనేది అందరికీ తెలిసిందే. ఉదాహరణకు ప్రధాన మంత్రిగా ఉన్న నరేంద్ర మోడీని 2014 ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ భారీ ఎత్తున ప్రచారం చేసింది. ఆయనను సంఘ విద్రోహ శక్తిగా.. మతాల మధ్య చిచ్చుపెట్టే నాయకుడిగా.. ముస్లిం మైనారిటీలకు వ్యతిరేక వ్యక్తిగా కూడా దేశవ్యాప్తంగా ప్రచారం చేసింది. కానీ ఇదే వ్యతిరేక ప్రచారం.. నరేంద్ర మోడీ పట్ల ప్రజల్లో చర్చకు వచ్చేలాగా చేసింది. తర్వాత కాలంలో ఆయన ప్రధాని కావడానికి ఆనాడు కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన వ్యతిరేక ప్రచారం ఒక కారణమనేది రాజకీయ విశ్లేషకులు చెబుతారు. ఆయన ఒక్కడే కాదు కేసీఆర్ను కూడా గతంలో వైయస్ రాజశేఖర్ రెడ్డి ప్రభుత్వం ఉన్నప్పుడు తీవ్ర స్థాయిలో అసెంబ్లీలోను బయట కూడా విమర్శలు గుప్పించేవారు. – మీ వల్ల ఏం జరుగుతుంది. మీరు ఏం సాధిస్తారు – అని వైయస్ అడిగిన ప్రశ్నలు అసెంబ్లీలో పెద్ద ఎత్తున ప్రచారంలోకి వచ్చాయి. ఆ తర్వాత బహిరంగ సభలో కూడా కేసీఆర్ వల్ల ఏమీ కాదని చెప్పుకొచ్చారు. ఇలా కేసీఆర్ ను ఒక విలన్ గా, ఒక రాజకీయ అసమర్థుడిగా చేసిన ప్రచారం.. తర్వాత కాలంలో ఆయనను ప్రజల్లో మరింత రాటు తేలే నాయకుడిగా మార్చాయి. అంటే అతిగా ప్రచారం చేయటం అనేది ఆనాడైనా.. ఏనాడైనా రాజకీయాల్లో మంచిది కాదు. ఇక ప్రస్తుత విషయానికి వస్తే జగన్ ను మరింతగా టార్గెట్ చేస్తూ చంద్రబాబు చేస్తున్న వ్యాఖ్యలు అంత మంచిది కాదనే అభిప్రాయం టిడిపి నాయకులు మధ్య వినిపిస్తోంది. సీనియర్ నాయకుల నుంచి జూనియర్ నాయకుల వరకు కూడా జగన్‌ను అనవసరంగా మనం ఎక్కువగా టార్గెట్ చేస్తున్నామేమో అని వ్యాఖ్యానిస్తున్నారు.ఇటీవల జరిగిన పార్టీ విస్తృత స్థాయి సమావేశంలో ఒకరిద్దరు కొత్తగా ఎన్నికైన ఎమ్మెల్యేలు.. ఇదే అభిప్రాయాన్ని చంద్రబాబు ముందు చెప్పుకొచ్చారు. మనం అనవసరంగా జగన్ను టార్గెట్ చేయడం వల్ల ఆయనపై ప్రజల్లో నిరంతరం చర్చకు వచ్చేలాగా చేస్తున్నామేమో అన్న సందేహాలను వ్యక్తం చేశారు. కానీ దీని విషయంలో చంద్రబాబు చాలా తీవ్రంగా స్పందించారు. %--%నాకు తెలియదా? మీరా నాకు చెప్పేది? నేను తొమ్మిది సార్లు ఎమ్మెల్యేగా గెలిచాను. మీరు ఒక్కసారి గెలిచారు. మీరు నాకు పాఠాలు చెబుతారా?%--% అంటూ చంద్రబాబు సీరియస్ అయ్యారు. కానీ వారు చెప్పిన దాంట్లో ఒకంత వాస్తవం అయితే లేకపోలేదు. ఎందుకంటే అతిగా విమర్శిస్తూ పోతే జగన్‌ను విలన్‌గా చూపిస్తూ పోతే ప్రజల్లో ఆయన పట్ల సానుకూలత, సానుభూతి పెరిగే అవకాశం లేకపోలేదు, ఇది రాజకీయాల్లో సహజంగా ఏర్పడేటటువంటి ఒక ప్రక్రియ. గతంలో జగన్ కూడా పవన్ కళ్యాణ్ ను పదేపదే విమర్శించడం వల్ల కాపులంతా ఏకమయ్యే పరిస్థితిని తీసుకువచ్చారు. ఇది ఆయనకు ఎంత మేలు చేసిందో ఎంత కీడు చేసిందో అందరికీ తెలిసిందే. అదే విధంగా చంద్రబాబును ఇక జైలుకే పరిమితం చేయాలి అని ఊహించి ఆయనను ఇబ్బంది పెట్టిన తీరు, అసలు టిడిపి లేకుండా చేయాలి.. మనమే 30 సంవత్సరాల పాటు అధికారంలో ఉండాలి.. అనే విధంగా వ్యవహరించిన విధానం వంటివి కూడా జగన్ను తీవ్ర స్థాయిలో ఇరకాటంలోకి నెట్టి చివరకు ఏం చేశాయి అనేది అందరికీ అర్థమైంది.

ఇంత పరిస్థితి టిడిపికి రాకపోయినా ఇప్పుడు జనంలో జగన్ గురించి చర్చ వచ్చేలాగా చంద్రబాబు పదేపదే ఆయనను టార్గెట్ చేయడం మంచిది కాదన్నది పార్టీ నాయకులు సూచిస్తున్న మాట. అవకాశం, అవసరం, సందర్భాన్ని బట్టి ప్రతిపక్షాన్ని విమర్శించడం వరకు తప్పు లేదని, కానీ ప్రతి విషయంలోను జగన్‌ను టార్గెట్ చేయటం ప్రతి విషయాన్ని ఆయనకు ముడిపెట్టి విమర్శించడం వల్ల కొత్తగా వచ్చే లాభం ఏమీ లేదని అంటున్నారు. మరి ఈ విషయంలో చంద్రబాబు ఏ వ్యూహంతో ఉన్నారు అనేది తెలియాల్సి ఉంది.

# పాకిస్తాన్ కి మైక్రోసాఫ్ట్ గుడ్ బై.. రోడ్డు మీదకు వచ్చిన పాకిస్తాన్ సాఫ్ట్ వేర్ ఇంజినీర్స్

ప్రపంచంలోని అతిపెద్ద సాంకేతిక సంస్థలలో ఒకటైన మైక్రోసాఫ్ట్ పాకిస్తాన్‌లో తన 25 ఏళ్ల సుదీర్ఘ ప్రయాణానికి ముగింపు పలికింది. అధికారికంగా ప్రకటన రానప్పటికీ పాకిస్తాన్‌లోని మైక్రోసాఫ్ట్ సీఈవో జవాద్ రెహ్మాన్ "ఇది ఒక శకానికి ముగింపు" అని వ్యాఖ్యానించడంతో ఈ విషయం వెలుగులోకి వచ్చింది. ఈ నిర్ణయంతో అక్కడ పనిచేస్తున్న అనేక మంది సాఫ్ట్‌వేర్ ఇంజనీర్లు తమ భవిష్యత్తుపై ఆందోళన చెందుతూ రోడ్డెక్కారు. వారి నిరాశ, అనిశ్చితి దేశవ్యాప్తంగా తీవ్ర చర్చకు దారితీసింది. పాకిస్తాన్‌కు చెందిన సాఫ్ట్‌వేర్ ఇంజనీర్లు మైక్రోసాఫ్ట్ తమ కార్యకలాపాలను నిలిపివేయడంతో ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రోడ్డు మీదకు వచ్చి ఆందోళన చేస్తున్న పరిస్థితులు నెలకొన్నాయి. తమ దేశ పరిస్థితులు సరిగా లేనందుకు తాము బాధ్యులమా అని ప్రశ్నిస్తున్నారు. ఈ పరిణామం ప్రస్తుతం సోషల్ మీడియాలో చర్చనీయాంశంగా మారింది.

**25 ఏళ్ల సేవలకు ముగింపు**

మైక్రోసాఫ్ట్ పాకిస్తాన్‌లో 2000, మార్చి 7న తన కార్యకలాపాలను ప్రారంభించింది. దాదాపు రెండు దశాబ్దాలుగా అనేక రంగాలలో కీలక సేవలందిస్తూ 'డిజిటల్ పాకిస్తాన్' కలను సాకారం చేయడానికి కృషి చేసింది. గ్రామీణ పాఠశాలల్లో కంప్యూటర్ ల్యాబ్‌ల ఏర్పాటు, విద్యాసంస్థలతో భాగస్వామ్యం, యువతకు సాంకేతిక శిక్షణ, చిన్న వ్యాపారాలకు సాంకేతిక మద్దతు వంటి అనేక మైలురాళ్లను అధిగమించింది.

**ఎందుకు నిష్క్రమణ?**

మైక్రోసాఫ్ట్ ఈ నిర్ణయానికి రావడానికి గల కారణాలపై స్పష్టమైన ప్రకటన వెలువడనప్పటికీ నిపుణుల అంచనాల ప్రకారం పాకిస్తాన్‌లోని రాజకీయ, ఆర్థిక అస్థిరతలే ప్రధాన కారణాలుగా తెలుస్తున్నాయి. తరచుగా మారుతున్న ప్రభుత్వాలతో స్థిరత్వం లేని రాజకీయ వాతావరణం నెలకొంది. భారీ పన్నుల భారంతో వ్యాపార కార్యకలాపాలపై అధిక పన్నులు గుదిబండగా మారాయి. కరెన్సీ విలువ క్షీణతతో దేశ కరెన్సీ విలువ నిరంతరం పడిపోవడం మైక్రోసాఫ్ట్ కు భారంగా మారింది. టెక్నాలజీ దిగుమతుల్లో ఆంక్షలు.. సాంకేతిక దిగుమతులపై పరిమితులు... పెట్టుబడులపై భద్రతా సందేహాలు.. విదేశీ పెట్టుబడులకు భద్రత లేదనే అంచనాలు... మైక్రోసాఫ్ట్ వంటి ప్రపంచ స్థాయి కంపెనీలకు పెద్ద దెబ్బగా మారాయి.




**ఆర్థిక సంక్షోభం తీవ్రత**

పాకిస్తాన్‌లో ఆర్థిక సంక్షోభం తీవ్రస్థాయిలో ఉంది. 2024 ఆర్థిక సంవత్సరానికి పాకిస్తాన్ వాణిజ్య లోటు \$24.4 బిలియన్లకు పెరిగింది. జూన్ 2025 నాటికి విదేశీ మారక నిల్వలు \$11.5 బిలియన్లకు పడిపోయాయి. ఈ పరిస్థితి విదేశీ సంస్థల పెట్టుబడులపై ప్రతికూల ప్రభావం చూపుతూ దేశానికి వచ్చే అవకాశాలను తగ్గించింది.

**పాకిస్తాన్ మాజీ అధ్యక్షుడి ఆవేదన**

ఈ సందర్భంగా పాకిస్తాన్ మాజీ అధ్యక్షుడు డాక్టర్ ఆరిఫ్ అల్వీ స్పందిస్తూ "మైక్రోసాఫ్ట్ నిష్క్రమణ పాకిస్తాన్ ఆర్థిక పరిస్థితికి పెద్ద దెబ్బ. రాజకీయ అస్థిరత వల్ల అవకాశాలు చేజారిపోతున్నాయి" అని ఆవేదన వ్యక్తం చేశారు. 2022లో బిల్ గేట్స్‌తో తాను మాట్లాడినప్పుడు, పాకిస్తాన్‌లో పెట్టుబడులపై ఆసక్తి చూపారని ఆయన గుర్తు చేసుకున్నారు. సత్య నాదెళ్ల, అప్పటి ప్రధాని ఇమ్రాన్ ఖాన్‌తో చర్చలు కూడా జరిగాయని, అయితే ఆ తర్వాత ప్రభుత్వ మార్పులు, అనిశ్చిత పరిస్థితులు మైక్రోసాఫ్ట్‌ను వియత్నాం వంటి ప్రత్యామ్నాయ దేశాల వైపు మళ్లించాయని వివరించారు.

**రోడ్డునపడ్డ ఇంజనీర్లు.. భవిష్యత్తు ప్రశ్నార్థకం**

మైక్రోసాఫ్ట్ నిష్క్రమణతో పాటు, పాకిస్తాన్‌లోని అనేక మంది సాఫ్ట్‌వేర్ ఉద్యోగులు ఉపాధి కోల్పోయే పరిస్థితి నెలకొంది. ఈ కంపెనీలో పనిచేసిన ఇంజనీర్లు ఇప్పుడు తమ భవిష్యత్తు ఏమిటని ఆందోళనలో ఉన్నారు. రోడ్డున పడి ఆందోళనలు చేస్తున్న పరిస్థితి నెలకొంది. దేశంలోని ఇతర టెక్ కంపెనీలు కూడా తమ వ్యాపార వ్యూహాలను పునరాలోచిస్తున్నాయని సమాచారం. ఒక ప్రఖ్యాత టెక్ దిగ్గజం ఒక దేశాన్ని విడిచి వెళితే, అది కేవలం వ్యాపారపరంగా మాత్రమే కాకుండా ఆ దేశ స్థిరత్వంపై, ప్రపంచ పెట్టుబడిదారుల నమ్మకంపై తీవ్ర ప్రభావం చూపుతుంది. మైక్రోసాఫ్ట్ నిష్క్రమణ పాకిస్తాన్‌కు ఒక గుణపాఠం. అయితే దీన్ని ఒక సవాలుగా స్వీకరించి, వ్యవస్థల పునర్నిర్మాణం వైపు అడుగులు వేయడం ఆ దేశానికి తక్షణ అవసరం.

# జగన్.. మీ ప్రత్యర్థి ఎవరో తేల్చుకున్నారా ..!



వైసీపీ అధినేత జగన్‌కు రాజకీయ ప్రత్యర్థి ఎవరు? అంటే.. తడుముకోకుండా.. చెప్పే మాట చంద్రబాబు!. ఇది వైసీపీ నాయకులే కాదు.. జగన్ కూడా ఇదే భావనతో ఉన్నారు. ఉంటున్నారు కూడా!. కానీ, చంద్రబా బు కంటే కూడా.. బలమైన ప్రత్యర్థి, జగన్‌ను ఓడించి తీరుతామని చెబుతున్న నాయకుడు జనసేన అధినేత పవన్ కల్యాణ్. ఈయనే అసలు సిసలు ప్రత్యర్థి.. అనడంలో సందేహం లేదు. అయితే.. ఈ విషయాన్ని వైసీపీ గ్రహించడంలో కొంత తాత్సారం చేస్తోందన్నది వాస్తవం. 2014కు ముందు జరిగిన పరిణామాలను గమనించినా.. తర్వాత జరిగిన పరిణామాలను గమనించినా వైసీ పీకి ప్రధాన ప్రత్యర్థి.. పార్టీ కాదు.. వ్యక్తే. ఆయనే పవన్ కల్యాణ్. 2014 ఎన్నికల్లో తాను పోటీ నుంచి దూరంగా ఉన్నా.. అప్పటి కూటమి.. బీజేపీ–టీడీపీలకు మద్దతు ఇవ్వడం ద్వారా తన అభిమాన గణాన్ని ఈ కూటమి వైపు నడిపించారన్నది వాస్తవం. దీంతో 2014లో దక్కాల్సిన అధికారం వైసీపీకి దక్కలేదు. ఇక, 2019 విషయానికి వస్తే.. ఇక్కడ కూడా పవనే జగన్‌కు ప్రత్యర్థి.

అయితే.. అప్పటి వ్యూహం మాత్రం కొంత మేరకు బెడిసి కొట్టింది. అప్పటి టీడీపీ–బీజేపీల మధ్య విభే దా లు రావడం.. ప్రజల్లో ప్రత్యేక హెూదాపై ఆశలు ఉండడం. అదేసమయంలో అవినీతి.. ఆరోపణలు కూడా ఎక్కువగా రావడంతో పవన్ చాలా తెలివిగా.. వేర్వేరుగా పోటీకి దిగారు. నిజానికి అప్పట్లో వేర్వేరుగా చేసిన సమయంలో బీజేపీ–టీడీపీ–జనసేనకు ఆశించిన మేరకు సీట్లు వచ్చినా.. తిరిగి చేతులుకలిపేవారు. కానీ.. గుండుగుత్తగా జనం వైసీపీకి మద్దతు పలికారు.

ఇక, 2024 ఎన్నికలకు వచ్చేసరికి నేరుగానే జగన్‌ను టార్గెట్‌చేసి అధికారం నుంచి దింపేస్తామని ప్రకటిం చిన విషయం తెలిసిందే. అదే జరిగింది. అంటే.. మొత్తంగా జగన్ రాజకీయాలను నిశితంగా గమనిస్తున్న నాయకుల్లో పవన్ ముందు వరుసలో ఉన్నారన్నది సందేహం లేదు. సో.. జగన్ రాజకీయ ప్రత్యర్థి కూడా ఆయనే. తాజాగా కూడా.. మరోసారి అధికారంలోకి ఎలా వస్తారో చూస్తామన్న సవాల్ విసరడం ద్వారా.. టీడీపీకంటే ఎక్కువగా వైసీపీని నిలువరించేందుకు పవన్ వ్యక్తిగతంగా ఎంత ప్రయత్నం చేయొచ్చే.. అర్థం అవుతుంది.రాజకీయాల్లో దీనిని తప్పుపట్టాల్సిన అవసరం లేదు. ఏ నాయకుడి ఇష్టం వారిది. అయితే.. ఒక యుద్ధానికి దిగినప్పుడు లేదా.. దిగుతున్నట్టు అసలు ప్రత్యర్థి ఎవరు? అనేది తెలుసుకోకుండా అడుగులు వేస్తే.. అది ప్రమాదకరం. సో.. ఇప్పటికైనా.. వైసీపీ అధినేత జగన్.. తన ప్రత్యర్థి ఎవరు? అనేది తెలుసుకుని అడుగు లు వేస్తే.. అందుకు తగిన విధంగా తన వ్యూహాన్ని మలుచుకుంటే తప్ప.. తిరిగి ఆయన భావిస్తున్నట్టు అధికారం దక్కడం అనేది జరగకపోవచ్చు.

## 14 ఏళ్లకే ఆల్‌టైం రికార్డ్ బద్దలు: ఇంగ్లాండ్‌ను చితక్కొట్టిన సూర్యవంశీ.. 52 బంతుల్లోనే సెంచరీ




**హైదరాబాద్ పెన్ పవర్:** ఇంగ్లాండ్ అండర్19 తో జరుగుతున్న యూత్ సిరీస్‌లో టీమిండియా ఓపెనర్ వైభవ్ సూర్యవంశీ ఆకాశమే హద్దుగా చెలరేగి ఆడాడు. ఐదు మ్యాచ్‌ల సిరీస్‌లో భాగంగా నాలుగో వన్డేలో చెలరేగి ఆడాడు. ఆడుతుంది వన్డే అయినప్పటికీ.. టీ20 తరహాలో చెలరేగిపోయాడు. శనివారం (జూలై 5) వొర్సెస్టర్‌లో జరుగుతున్న మ్యాచ్ లో ఇంగ్లాండ్ బౌలర్లను చితక్కొడుతూ కేవలం 52 బంతుల్లోనే తన సెంచరీ మార్క్ అందుకున్నాడు. వైభవ్ ఇన్నింగ్స్ లో 10 ఫోర్లు, 7 సిక్సర్లు ఉన్నాయి. 19వ ఓవర్‌లో ఇంగ్లాండ్ స్పిన్నర్ రాల్ఫీ ఆల్బర్ట్ బౌలింగ్‌లో సింగిల్ తో సెంచరీ మార్క్ అందుకున్నాడు.

ఓవరాల్ గా సూర్యవంశీ 78 బంతుల్లో 13 ఫోర్లు, 10 సిక్సర్లతో 143 పరుగులు చేసి ఔటయ్యాడు. ఈ ఇన్నింగ్స్ తో సూర్యవంశీ మెన్స్ యూత్ వన్డేల్లో అత్యంత వేగవంతమైన సెంచరీని నమోదు చేసి చరిత్ర సృష్టించాడు. పాకిస్తాన్ ఆటగాడు కమ్రాన్ గులాం 53 బంతుల్లో చేసిన సెంచరీని సూర్యవంశీ బద్దలు కొట్టాడు. ఆరంభం నుంచి వైభవ్.. దూకుడుగా ఆడాడు. ఈ 14 ఏళ్ళ కుర్రాడిని ఆపడానికి ఇంగ్లాండ్ బౌలర్ల వద్ద సమాధానమే లేకుండా పోయింది. ఈ సిరీస్ లో అంతకముందు హాఫ్ సెంచరీలతో అదరగొట్టిన ఈ బీహార్ చిచ్చర పిడుగు నేడు ఏకంగా సెంచరీ చేసి ప్రపంచ క్రికెట్ ను ఆశ్చర్యపరిచాడు.

ఈ మ్యాచ్ విషయానికి వస్తే మొదట బ్యాటింగ్ చేస్తున్న ఇండియా అండర్ 19 ప్రస్తుతం 31 ఓవర్లలో నాలుగు వికెట్ల నష్టానికి 239 పరుగులు చేసింది. సూర్యవంశీ (143) రికార్డ్ సెంచరీకి తోడు విహాన్ మల్హోత్రా (63) హాఫ్ సెంచరీ చేసి రాణించాడు. ఆయుష్ మాత్రే 5 పరుగులే చేసి ఔటయ్యాడు.

## చివరి టెస్ట్ ఆడేశాడా: రీ ఎంట్రీలోనూ ఘోరంగా.. ప్రమాదంలో కరుణ్ టెస్ట్ కెరీర్



**హైదరాబాద్ పెన్ పవర్:** దేశవాళీ క్రికెట్ లో అసాధారణంగా రాణించి ఎనిమిదేళ్ల తర్వాత టీమిండియాలో చోటు సంపాదించిన కరుణ్ నాయర్ ప్రస్తుతం ఇంగ్లాండ్ తో జరుగుతున్న టెస్ట్ సిరీస్ లో ఘోరంగా విఫలమవుతున్నాడు. ఇంగ్లాండ్ తో లీడ్స్ వేదికగా జరుగుతున్న తొలి టెస్టులో డకౌటయ్యాడు. పోప్ పట్టిన సూపర్ క్యాచ్ కు ఖాతా తెరవకుండానే ఔటయ్యాడు. రెండో ఇన్నింగ్స్ లో 20 పరుగులే చేసి నిరాశపరిచాడు. ప్రస్తుతం ఇంగ్లాండ్ తో ఎడ్జ్ బాస్టన్ లో జరుగుతున్న రెండో టెస్టులో సాయి సుదర్శన్ లాంటి యంగ్ టాలెంటెడ్ బ్యాటర్ ను పక్కనపెట్టి జట్టు యాజమాన్యం కరుణ్ నాయర్ కు మూడో స్థానంలో ప్రమోషన్ ఇచ్చారు. అయితే వచ్చిన ఈ అవకాశాన్ని కరుణ్ వినియోగించుకోలేకపోయాడు. తొలి ఇన్నింగ్స్ లో 31 పరుగులు చేసి పర్వాలేదనిపించినా రెండో ఇన్నింగ్స్ లో 26 పరుగులే చేసి విఫలమయ్యాడు. వరుసగా రెండు టెస్టుల్లో నాలుగు ఇన్నింగ్స్ ల్లో 19 యావరేజ్ తో ఈ కర్ణాటక బ్యాటర్ 77 పరుగులే చేసి తీవ్రంగా నిరాశపరిచాడు. రాహుల్, గిల్, జైశ్వాల్, పంత్ అద్భుతంగా రాణిస్తున్నా ఈ వెటరన్ ప్లేయర్ మాత్రం విఫలమయ్యాడు. మూడో టెస్టులో కరుణ్ కు ఛాన్స్ దక్కే అవకాశం కనిపించడం లేదు. ఒక్కసారి టీంఇండియాలో ఛాన్స్ కోల్పోతే మళ్ళీ ఎంట్రీ ఇవ్వడం చాలా కష్టం. అతని వయసు కూడా 33 ఏళ్ళు కావడం మైనస్ గా మారింది. 2016 లో ఇంగ్లాండ్ పై చెన్నై వేదికగా ట్రిపుల్ సెంచరీ కొట్టి భారత క్రికెట్ తరపున ఈ ఘనత సాధించిన రెండో ప్లేయర్ గా నిలిచాడు. భారత్ తరపున టెస్టులో ట్రిపుల్ సెంచరీ ఒక్కసారిగా అందరి దృష్టి తనవైపుకు తిప్పుకున్నాడు. వీరేంద్ర సెహ్వాగ్ తర్వాత టెస్టు క్రికెట్‌లో భారత్ తరపున ట్రిపుల్ సెంచరీ సాధించిన రెండో ఆటగాడిగా సరికొత్త చరిత్ర నెలకొల్పాడు. చెన్నై వేదికగా జరిగిన ఈ టెస్టులో 381 బంతుల్లో 303 పరుగులు చేసి అజేయంగా నిలిచాడు. 2017 లో ఆస్ట్రేలియాతో బోర్డర్ గవాస్కర ట్రోఫీలో స్థానం దక్కించుకున్న కరుణ్ విఫలమయ్యాడు. ఒక్క సిరీస్ లో విఫలమైనందుకే ఈ కర్ణాటక స్టార్ ను పక్కన పెట్టడం ఆశ్చర్యం కలిగించింది. కరుణ్ కు అన్యాయం జరిగిందని చాలామంది ఆరోపించారు.

## వన్డేల్లో ద్వైపాక్షిక సిరీస్ తొలగించండి.. ఐసీసీకి క్లాసన్ డిమాండ్




**హైదరాబాద్ పెన్ పవర్:** అంతర్జాతీయ క్రికెట్ కు రిటైర్మెంట్ ప్రకటించిన తర్వాత సౌతాఫ్రికా విధ్వంసకర బ్యాటర్ హెన్రిచ్ క్లాసెన్ టీ20 లీగ్ లు ఆడుతూ బిజీగా ఉన్నాడు. ఇటీవలే ఐపీఎల్ ముగించుకున్న ఈ సఫారీ వికెట్ కీపర్ బ్యాటర్.. ప్రస్తుతం మేజర్ లీగ్ క్రికెట్ లో సియాటెల్ ఆర్కాస్ కు ఆడుతున్నాడు. ఈ లీగ్ తుది దశకు చేరుకుంటున్న తరుణంలో క్లాసన్ అంతర్జాతీయ క్రికెట్ లో వన్డేలపై హాట్ కామెంట్స్ చేశాడు. ఐసీసీకి తన డిమాండ్ ను తెలియజేస్తూ వన్డేల్లో ద్వైపాక్షిక సిరీస్ రద్దు చేయాలని కోరాడు. హెన్రిచ్ క్లాసెన్ ఇటీవల క్రిక్‌బజ్‌కు ఇచ్చిన ప్రత్యేక ఇంటర్వ్యూలో మాట్లాడుతూ.. అంతర్జాతీయ క్యాలెండర్‌లో ద్వైపాక్షిక వన్డే మ్యాచ్‌లు ఇకపై అవసరం లేదని సూచిస్తూ. బదులుగా జట్లు మరిన్ని టెస్ట్ మ్యాచ్‌లు ఆడాలని ఆయన కోరారు. " నేను కోరుకునే ఏకైక మార్పు ద్వైపాక్షిక వన్డే క్రికెట్‌ను అంతర్జాతీయ క్రికెట్ నుండి దూరంగా ఉంచడమే. ఎక్కువ టెస్ట్ మ్యాచ్‌లు ఆడని జట్లకు ఎక్కువ టెస్ట్ మ్యాచ్‌లు ఇవ్వండి. ఎక్కువ టీ20 క్రికెట్ కు ప్రాధాన్యమివ్వండి". అని క్లాసెన్ క్రికెట్ క్రికెట్ గురించి తన అభిప్రాయాలను తెలపాల్సిందిగా కోరినప్పుడు ఈ విధంగా చెప్పుకొచ్చాడు. సౌతాఫ్రికా వికెట్ కీపర్-బ్యాటర్ గా పరిమిత ఓవర్ల క్రికెట్ లో అదరగొడుతున్న హెన్రిచ్ క్లాసెన్ సోమవారం (జూన్ 2) అంతర్జాతీయ క్రికెట్ నుంచి రిటైర్మెంట్ ప్రకటించి ఆశ్చర్యానికి గురి చేశాడు. వైట్ బాల్ ఫార్మాట్ లో తన పవర్ హిట్టింగ్ తో మ్యాచ్ స్వరూపాన్నే మార్చేసే క్లాసన్ క్రికెట్ కు గుడ్ బై చెప్పడం సంచలనంగా మారింది. 33 ఏళ్ళ క్లాసన్ సౌతాఫ్రికా తరపున 60 వన్డేల్లో 2141 పరుగులు.. 58 టీ20ల్లో 1000 పరుగులు చేశాడు. ఓవరాల్ గా తన అంతర్జాతీయ కెరీర్ లో 4 సెంచరీలు.. 16 హాఫ్ సెంచరీలు ఉన్నాయి. క్లాసన్ 2024లో టెస్ట్ క్రికెట్ కు రిటైర్మెంట్ ప్రకటించాడు. టెస్ట్ ఫార్మాట్ లో కేవలం నాలుగు టెస్టులు మాత్రమే ఆడాడు. 2019లో రాంచీ వేదికగా భారత్‌పై అరంగేట్రం తొలి టెస్ట్ ఆడిన క్లాసన్.. 2023లో వెస్టిండీస్‌పై తన చివరి టెస్ట్ ఆడాడు. ఈ వికెట్ కీపర్ బ్యాటర్ నాలుగు టెస్టుల్లో 13 యావరేజ్ తో 104 పరుగులు చేశాడు. సిడ్నీలో ఆస్ట్రేలియాపై చేసిన 35 పరుగులు క్లాసన్ టెస్టు కెరీర్ లో అత్యధికం.

# పిల్లల కోసం విడాకులు తీసుకున్న నటి!



వైవాహిక పుకార్ల మధ్య నుస్రత్ జహాన్ గ్లామరస్ లుక్‌తో తలదా చుకుంది



బాలీవుడ్ నటి ఛాహత్ ఖన్నా గురించి పరిచయం అవసరం లేదు. 'ది ఫిలిం', 'థాంక్యూ', 'ప్రస్థానం', 'యాత్రాస్' లాంటి చిత్రాలతో సుపరిచితమే. బుల్లి తెరపైనా అమ్మడు బాగా ఫేమస్. 'ఖుబూల్' హై వంటి సీరియల్ ఆమెకు అక్కడా మంచి గుర్తింపును తెచ్చి పెట్టింది. కెరీర్ పరంగా ఎలాంటి ఢోకాలేదు. కానీ వ్యక్తి గత జీవితంలో మాత్రం ఛాహత్ కూడా చాలా ఎదురుదెబ్బలే తిన్నది. 2006 లో భరత్ నర్సింగ్ ను వివాహం చేసుకుంది. కానీ ఆ బంధం ఏడాది కూడా నిలబడలేదు. పెళ్లైన నాలుగు నెలల్లోనే వీగిపోయింది. అటుపై 2013 లో పర్హాన్ మీర్జాను పెళ్లాడింది. కానీ ఐదేళ్ల కాపురం అనంతరం ఆ జోడీ కూడా విడాకులతో వేరైంది. అయితే రెండవ సారి విడాకుల విషయంలో ఛాహత్ ఖాన్నా ఓ కొత్త కారణాన్ని రివీల్ చేసింది. ఆమె మాటలు ప్రకారం భర్తతో ఎలాంటి వివాదం లేకుండానే విడాకులు తీసుకున్నట్లు కనిపిస్తుంది. పిల్లల భవిష్యత్ కోసమే విడాకులు తప్ప మరో కారణం లేదంది. - నాకెప్పుడు సరైంది అనిపిస్తేనే చేస్తాను. దానికే కట్టుబడి ఉంటాను. ఏదైనా తప్పు అనిపిస్తే అలాంటి పని జోలికి వెళ్లను. ఎవరైనా తప్పు చేసినా ధైర్యంగా నిలబడి ప్రశ్నిస్తాను. ఆ ధైర్యం, తెగువ నాలో ఉన్నాయి. తప్పు విష యంలో ప్రపంచమంతా ఒక్క వైపు ఉన్నా? నేను మరోవైపు ఉంటాను. ఆ రకమైన నమ్మకం, ధైర్యం నాకున్నాయి. అలాంటి స్వభావం నాకు చిన్నప్పటి నుంచే అలవాటైంది. పిల్లల కోసం ఎక్కువగా లోచిస్తాను. అలాగే వివాహ బంధం ఎంత బలంగా ఉందన్నది చూసుకుంటాను. సరిగ్గా లేని బంధంలో కొనసాగకూడదు అన్నది నా అభిప్రాయం. ఎందుకంటే పిల్లల కంటే ఏదీ ఎక్కువ కాదు. మనకంటే ఎక్కువగా పిల్లలు ప్రభావితం అవుతారు. అది కలిగించే నష్టం మనకు తెలియకుండానే జరిగిపోతుంది. వారు పెద్దాయ్యాక వారి స్నేహితుల నుంచే ఇలాంటి విషయలు మనకు తెలుస్తాయి. అందుకే కుమార్తెల కోసం కొన్ని నిర్ణయాలు తీసుకోక తప్పలేదని-తెలిపింది.



కావ్య కళ్యాణ్‌రామ్ సంతోష కరమైన దృశ్యాన్ని పంచు కున్నారు

On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh. Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh.
Editor: G.APPARAO, Mobile : 9059465965, RNI : APTEL/2014/58046, e-mail:penpower9@gmail.com